**ఆదివారం పనిచేయనున్న బ్యాంకులు**




వివరాలు 2లో..


# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం 24, సెప్టెంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


**పాలకుడి పాపం.. పాలమూరుకు ద్రోహం..**

- బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత తన్నీరు హరీశ్‌రావు



వివరాలు 3లో..

# 'ఇన్వెస్ట్ తెలంగాణ'కు పకడ్బందీ ఏర్పాట్లు

- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్-23: రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా ఇన్వెస్ట్ తెలంగాణ-2026 సదస్సు నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిసెంబరు 7-9 తేదీల్లో జరిగే సదస్సు కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, గత సదస్సులో చేసుకున్న ఎంఓయూల పురోగతిపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి అధ్యక్షతన ఇన్వెస్ట్ తెలంగాణ-2026 సన్నాహక సమావేశం సచివాలయంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ భవిష్యత్తును, రాష్ట్ర ఆర్థిక ప్రగతిని కొత్త శిఖరాలకు చేర్చే ఈ చరిత్రాత్మక ఘట్టంలో అధికారులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రెండో ప్రపంచ సదస్సు ఇదని, ఈ సదస్సు ద్వారా రాష్ట్ర సమగ్ర అభి వృద్ధికి బలమైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు.సదస్సు నిర్వహణ, పర్యవేక్షణకు 10 అధికారుల కమిటీలను ఏర్పాటు చేశామని, ప్రతి కమిటీకి ఒక సీనియర్ అధికారి నేతృత్వం వహిస్తారని వెల్లడించారు. వివిధ రకాల పనులు, బడ్జెట్ అంచనాలు, ఆమోదాల విషయంలో ఎలాంటి ఆలస్యం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అధికారుల కమిటీలతో పాటు ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసి వాటికి సంబంధిత మంత్రులను చైర్‌పర్సన్లుగా నియమించామని వివరించారు. గత సదస్సులో కుదిరిన ఎంఓయూలను కూడా సమీక్షించి, వాటి పురోగతిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే అవకాశాలు మిగతా 3లో..

# రేవంత్ పాలనలో అంధకారంలోకి తెలంగాణ

- జెన్‌కోకు నాసిరకం బొగ్గు వల్లే ఉత్పత్తి విఘాతం,,
- రేవంత్ పాలనలో విద్యుత్తు అస్తవ్యస్తం
- థర్మల్ పవర్ స్టేషన్లలో నిజానిజాలు తేల్చేందుకు నేడు బీఆర్ఎస్ బృందాల పరిశీలన
- సింగరేణికి సర్కార్ రూ.52 వేల కోట్ల బకాయి
- విద్యుత్తుపై లక్ష కోట్లు వెచ్చించిన కేసీఆర్ సర్కార్




హైదరాబాద్, సెప్టెంబర్ 23: రాష్ట్రంలోని రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ సీనియర్ నేతల ఆధ్వర్యంలో ఆరు బృందాలు గురువారం విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ల పరిశీలనకు వెళ్తాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రకటించారు. తెలంగాణలోని థర్మల్ పవర్ స్టేషన్లలో నిజానిజాలను తేల్చడానికి ఈ బృందాలు వెళ్తాయని, కేంద్రాల్లో సామర్థ్యం ఉన్నా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఎందుకు విద్యుత్తును ఉత్పత్తి చేయడం లేదో ఈ బృందాలు పరిశీలిస్తాయని తెలిపారు.యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లో 4,000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్నా, 400 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని విమర్శించారు. 270 మెగావాట్ల విద్యుతు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లో ఉత్పత్తి నిలిచిపోయిందని, నాణ్యత లేని బొగ్గు సరఫరా వల్ల రూ.2,900 కోట్ల ప్రజాధనం వృథా అయిందని దుయ్యబట్టారు. తెలంగాణ జెన్‌కో ద్వారా సింగరేణికి రూ.52 వేల కోట్లు బకాయి పడిందని అన్నారు.రాష్ట్రంలో విద్యుత్తు సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యం, విద్యుత్తు రంగంలో మిస్‌మేనేజ్‌మెంట్, సింగరేణి-జెన్‌కో మధ్య ఆర్థిక వ్యవహారాల్లో గందరగోళమే కారణమని విమర్శించారు. తెలంగాణభవన్‌లో బుధవారం ఎమ్మెల్సీలు ఎల్ రమణ, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు వివేకానందగౌడ్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు తాటికొండ రాజయ్య, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

## నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి



జూలూరుపాడు, సెప్టెంబరు 23 : భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామంలో మంగళవారం నర్సింగ్ విద్యార్థిని ఇంద్రపల్లి హరిణి(18) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అప్పటివరకు ఇంట్లోనే ఉన్న ఆ యువతి సాయంత్రం వేళ తల్లి బయటకు వెళ్లి వచ్చే సమయానికి ఒళ్లంతా గాయాలతో ఇంటి మరుగుదొడ్డి వెనుకభాగంలో విగత జీవిగా పడి ఉంది. విద్యార్థిని ముక్కులో నుంచి రక్తం రావడం, మెడ నులిమిన ఆనవాళ్లు ఉండటంతో హత్య చేసినట్టుగా భావించిన మృతురాలి తల్లి రాజేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రేమించాలంటూ తన కుమార్తెను అదే గ్రామానికి చెందిన పవన్‌కుమార్ వేధించాడని, పెళ్లిచేసుకోకపోతే చంపేస్తానని గతంలో బెదిరించాడని ఆమె గుర్తు చేశారు. పవన్‌కుమారే హత్యకు పాల్పడి ఉంటాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సాగుకు ఆరు గంటల కరెంటే!

- కాంగ్రెస్ పాలనలో విద్యుత్తు వ్యవస్థ అస్తవ్యస్తం
- 'సర్'పై ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలు
- ఈసీ పనితీరుపై అనుమానాలు కలిగిస్తున్నాయి: కేటీఆర్



హైదరాబాద్,సెప్టెంబర్-23 రాష్ట్రంలో విద్యుత్తు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ప్రస్తుత విద్యుత్తు సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యమే కారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తును ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాగుకు ఆరు గంటలకు మించి కరెంట్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. సాగుకు కరెంట్ ఇవ్వనందుకు సబ్‌స్టేషన్ల వద్ద రైతుల ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని చెప్పారు. సోషల్ మీడియాలో '80 ట్రెండ్' నడుస్తున్న ఈ సమయంలో రాష్ట్రంలో 1980ల నాటి విద్యుత్తు పరిస్థితులు తిరిగొచ్చాయని పేర్కొన్నారు. విద్యుత్తు సంక్షోభానికి ఎల్‌నినో ప్రభావం కారణం కాదని చెబుతూ 'ఇది ఎల్‌నినో కాదు.. ఎల్ కాంగో' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్న సమయంలో థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో బొగ్గు కొరతతో ఉత్పత్తి పడిపోతోందని, జల విద్యుత్తు కేంద్రాలు కూడా నీటి లభ్యత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్యుత్తు వ్యవస్థపై తాము చేస్తున్న ఆరోపణలకు క్షేత్ర స్థాయిలో ఆధారాలను సేకరించేందుకు గురువారం పార్టీ తరఫున ఆరు బృందాలను పంపుతున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. ఈ బృందాలు రాష్ట్రంలోని థర్మల్ పవర్ ప్లాంట్లు, సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శిస్తాయని వెల్లడించారు. 4,000 మెగావాట్ల సామర్థ్యం మిగతా 3లో..

## అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు..



- కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన

హైదరాబాద్,సెప్టెంబర్-23 అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ నుం చి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వ హణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములు గు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. మిగతా 3లో..

## రిమ్స్ ఆస్పత్రి అగ్ని ప్రమాదం..



- మరో ఏడుగురు చిన్నారుల పరిస్థితి విషమం

హైదరాబాద్,సెప్టెంబర్-23 ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో ప్రమాదానికి గురైన చిన్నారుల ఆరోగ్యం మరింత ఆందోళనకరంగా మారింది. చికిత్స పొందుతున్న వారిలో ఏడుగురి పరిస్థితి విషమించడంతో వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలిస్తున్నారు. రిమ్స్‌లో మరో 15 మంది చిన్నారులు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు ముమ్మరం చేశారు.

## న్యాయవాదులపై దాడి..




- పోలీసులకు హైకోర్టు ఆదేశం
- అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాదులపై దాడి..
- పోలీసులకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 23: అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాదులు వీడియోలు తీస్తుండగా పోలీసులు దాడికి ప్రయత్నించారన్న ఆరోపణల నేపథ్యంలో ఘటన జరిగిన నాటి సీసీటీవీ ఫుటేజీని సమర్పించాలని మిగతా 3లో..

## వికారాబాద్ జిల్లాలో కీచక టీచర్‌పై పోక్సో కేసు



పరిగి, సెప్టెంబరు 23 : అనాథ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు పాల్పడుతున్న కీచక టీచర్‌పై పోక్సో కేసు నమోదైంది. ప్రస్తుతం నిందితుడిని పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. రంగారెడ్డి పరిగి మున్సిపల్ పరిధిలోని ఓ పాఠశాలలో శ్రీశైలం అనే వ్యక్తి ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు.అదే పాఠశాలలో రెండు నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న చిన్నారులు, సదరు టీచర్ వికృత చేష్టలకు భయాందోళనకు గురై ఆశ్రమం సంరక్షకురాలికి విషయం తెలపగా, ఆమె వెంటనే పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కీచక ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మోహనకృష్ణ తెలిపారు.

## అమెరికాలో జిన్‌పింగ్..ల్యాండ్

- స్వయంగా స్వాగతం పలికిన ట్రంప్..



న్యూఢిల్లీ, సెప్టెంబర్-23 చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అమెరికాలో అడుగుపెట్టారు. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా అమెరికా చేరుకున్న ఆయనకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా విమానాశ్రయంలో స్వాగతం పలికారు. సాధారణంగా అమెరికా అధ్యక్షులు విదేశీ నేతలను విమానాశ్రయంలో స్వయంగా స్వాగతించడం అత్యంత అరుదుషీ జిన్‌పింగ్ తన భార్య పెంగ్ లియువాన్‌తో కలిసి మేరీల్యాండ్‌లోని జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు చేరుకున్నారు. అక్కడ ట్రంప్, ఆయన భార్య మెలానియా ట్రంప్ కలిసి షీ దంపతులకు స్వాగతం పలికారు. ఎర్ర తివాచీపై ఇరుదేశాల నేతలు పరస్పరం కరచాలనం చేసుకున్నారు. సైనిక బ్యాండ్ సంగీతం మధ్య స్వాగత కార్యక్రమం జరిగింది. ఈ పర్యటనలో పలు అధికారిక కార్యక్రమాలతో పాటు కీలక అంశాలపై కూడా ఇరువురు నేతలు చర్చించనున్నారు. అమెరికా-చైనా మధ్య వాణిజ్య సంబంధాలు ఈ సమావేశంలో ప్రధాన అంశంగా ఉండనున్నాయి. . సుంకాలు, అరుదైన ఖనిజాల సరఫరా, సాంకేతిక రంగం, కృత్రిమ మేధ వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఇరుదేశాల మధ్య పోటీ కొనసాగుతున్న నేపథ్యంలో కృత్రిమ మేధపై చర్చలకు ప్రాధాన్యం ఉంది. వాణిజ్యం, సాంకేతిక రంగాలతో పాటు తైవాన్, ఇరాన్, భద్రతా అంశాలు కూడా ట్రంప్-జిన్‌పింగ్ చర్చల్లో ప్రస్తావనకు వచ్చే అవకాశముంది.

## దసరాకు 2 డీఏలు.. పది రోజుల్లో పీఆర్సీ నివేదిక..



- ఆపై నిర్ణయం.. ఉదయం నుంచి చర్చల పేరిట హైడ్రామా.. ఉత్కంఠ
- సీపీఎస్‌పై ప్రత్యేక కమిటీ వేస్తామని ప్రభుత్వం హామీ
- ఆందోళన విరమించినట్టు ఉద్యోగ జేఏసీ ప్రకటన
- ఉదయం నుంచి చర్చల పేరిట హైడ్రామా.. ఉత్కంఠ

వివరాలు 2లో..

## రాష్ట్రంలో 3 రోజులుభారీ వర్షాలు..

- తీరం వైపు తీవ్ర వాయుగుండం
- నేటి అర్ధరాత్రి కళింగపట్నం దక్షిణంవైపు తీరం దాటే చాన్స్
- పలు రాష్ట్రాల్లో నైరుతి నిష్క్రమణ



వివరాలు 2లో..

## సిద్దిపేటలో పేకాట మాజీ ఎమ్మెల్సీ సహా నలుగురి అరెస్టు



2లో..

# జమ్మూ కాశ్మీర్‌పై మాట్లాడే హక్కు మీకు లేదు..

### ఓఐసీ దేశాలకు ఇండియా వార్నింగ్



హైదరాబాద్,సెప్టెంబర్-23
జమ్మూ కాశ్మీర్ అంశంపై మాట్లాడే హక్కు ఓఐసీ దేశాలకు లేదని ఇండియా తెలిపింది. ఈ అంశంపై స్పందించిన ఐఓసీ తీరును ఇండియా తప్పుబట్టింది. ఈ మేరకు బుధవారం కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ఒక ప్రకటన చేసింది. కుదిరితే తీవ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలని సూచించింది. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం అమెరికాలో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశాల్లో ఓఐసీ తరపున టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ మాట్లాడాడు.దక్షిణాసియాలోని అనేక సమస్యల్ని, వివాదాల్ని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. అయితే, సంబంధం లేకుండా జమ్మూ కాశ్మీర్ అంశం గురించి మాట్లాడటాన్ని ఇండియా తప్పుబట్టింది. జమ్మూ కాశ్మీర్ గురించి మాట్లాడే హక్కు ఓఐసీ కాంటాక్ట్ గ్రూప్‌నకు లేదన్నారు. అంతే కాదు.. జమ్మూ కాశ్మీర్, లదాక్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమని, వీటి విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యాన్ని సహించబోమని విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది.పాకిస్తాన్ చేస్తున్న ఈ ఉద్దేశ పూర్వక, తప్పుడు ప్రచారాన్ని నమ్మే బదులు.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలని కేంద్రం సూచించింది. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తుంది అనేందుకు ఆధారాలున్నాయన్నారు. అనవసర విషయాలపై ఓఐసీ స్పందించి ఆ గ్రూపునకు ఉన్న విశ్వసనీయతను పోగొట్టుకోవద్దని హితవు పలికింది. ఓఐసీ అంటే.. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోపరేషన్. ఇందులో పాకిస్తాన్‌తోపాటు టర్కీ, సౌదీ అరేబియా, అజార్ బైజాన్, నైగర్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

# ఖైరతాబాద్ వినాయకుడి సేవలో కేటీఆర్..



హైదరాబాద్,సెప్టెంబర్-23
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్నారు. కేటీఆర్ ఖైరతాబాద్ శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా గణేశుడిని మొక్కుకున్నది ఒక్కటే.. తెలంగాణ అంతటా, భారతదేశమంతటా సమృద్ధిగా వర్షాలు పడాలే. రైతులు బాగుండాలే.. హైదరాబాద్‌లో అందరూ కూడా కులాలు, మతాలు, వర్గాలన్నింటికీ అతీతంగా కలిసి మెలిసి ఉండాలి. శాంతిభద్రతలు బాగుండాలి. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి.. పండుగలు అప్పుడప్పుడు వస్తాయి.. కాబట్టి పండుగలప్పుడైనా అందరూ కలిసికట్టుగా పిల్లాపాపలతో, కుటుంబ సభ్యులతో బాగుండాలని కోరుకుంటున్నా. జై బోలో గణేశ్ మహారాజ్ కీ జై.. అంటూ ముగించారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, ఇతర బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# సిద్దిపేటలో పేకాట మాజీ ఎమ్మెల్సీ సహా నలుగురి అరెస్టు



సిద్దిపేట, సెప్టెంబరు 23 :సిద్దిపేట జిల్లా కేంద్రంలో మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డితోపాటు నలుగురు వ్యక్తులను సిద్దిపేట టూ టౌన్ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. సిద్దిపేట టూ టౌన్ సీఐ మురళి తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేటలోని మహాశక్తినగర్ వాసి, మాజీ ఎమ్మె ల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ఇంట్లో అర్ధరాత్రి పేకాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో దాడి చేశారు.తాము దాడి చేసినప్పుడు పేకాడుతున్న కూర రఘోత్తమ్ రెడ్డి, గోవిందాపురం కనకయ్య, పంతం వెంకట్రాజ్యం, సిద్ధంకి రమేష్, లను అరెస్ట్ చేశామన్నారు. తము రాకను గమనించిన గంగాసాని భాస్కర్ రెడ్డి, గంగుల బాలు ,మధుసూదన్ రెడ్డి కిటికీ నుండి దూకి పారి పోయారని పోలీసులు చెప్పారు. ఘటనాస్థలంలో రూ.11,960 నగదుతోపాటు 4 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

# నామమాత్రంగా పోలీసుల తనిఖీ



ఇష్టానుసారంగా డీజే నిర్వహణ
పాపన్నపేట,సెప్టెంబర్,23, : పాపన్నపేట మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో డీజే సౌండ్ నిర్వాహకులు సౌండ్ సిస్టమ్ ను ఇష్టా రీతినా వాడుతున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రలో డిజె సౌండ్ ను అధిక మొత్తం శబ్దాన్ని పెంచి డీజే పాటలు పెడుతున్నారు.ఆవాహనానికి దగ్గరగా ఉన్న పలు ఇండ్ల రేకులు సైతం వైబ్ రేషన్ కు గురవుతున్నాయి. ప్రజల గుండెకు ప్రాణాలకు ముప్పుగా ఉన్న పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. పోలీసులు నామ మాత్రంగా వస్తూ చూసి వెళ్ళిపోతున్నారే తప్ప శబ్ద కాలుష్య నివారణకు చర్యలు మాత్రం శూన్యమని ఆరోపణలు ఉన్నాయి.

# రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే రైతు అవుతాడట..

- ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం నెలాఖరు వరకే గడువు
- రైతులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిడుగు
- యూరియా కావాలన్నా.. పత్తి అమ్ముకోవాలన్నా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- వ్యవసాయ పథకాల అమలుకూ అనేక కొర్రీలు
- అర్హుల్లో కోత పెట్టేందుకు ప్రభుత్వాల కొత్త వేషాలు
- యూరియా విక్రయాలు, పత్తి, కందులు, మక్కల కొనుగోళ్లు.. రైతుభరోసా అన్నింటికీ రిజిస్ట్రేషన్ మస్ట్



హైదరాబాద్,సెప్టెంబర్-23
సవాలక్ష ఆంక్షలతో ఇప్పటికే రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు మరో పిడుగు వేసేందుకు సిద్ధమయ్యాయి. వ్యవసాయ పథకాల్లో అర్హులను కోత పెట్టేందుకు రంగం సిద్ధం చేశాయి. ఇందులో భాగంగానే ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో కొత్త నాటకానికి తెరతీశాయి. ఇకపై రైతులు పత్తి, ధాన్యం, మక్కజొన్న అమ్ముకోవాలన్నా, పీఎం కిసాన్, రైతుభరోసా రావాలన్నా, యూరియా కొనుగోలు చేయాలన్నా ఫార్మర్ రిజిస్ట్రీకి లింకు పెట్టాయి. రిజిస్ట్రేషన్ ఐడీ ఉంటేనే రైతుగా గుర్తిస్తారు. లేక పోతే ఎంత పంట పండించినా సర్కార్ కొనుగోలు చేయదు. పంట ఉత్పత్తుల విక్రయాలు, వ్యవసాయ పథకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫార్మర్ రిజిస్ట్రీని తప్పనిసరి చేశాయి. ఇకపై యూరియా కావాలన్నా, పత్తి, ధాన్యం, కందులు, మక్కజొన్న, జొన్న, పెసర ఇలా పంట ఉత్పత్తులు విక్రయించడానికి ఫార్మర్ రిజిస్ట్రీ ఉండాల్సిందే. రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా వచ్చే 11 అంకెల ఐడీని నమోదు చేస్తేనే రైతులకు ఈ వెసులుబాటు కలుగుతుంది. రిజిస్ట్రేషన్ కోసం ఈ నెలాఖరు వరకు అవకాశం ఉన్నది. రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు ఆయా గ్రామాల ఏఈవోలను సంప్రదించాల్సి ఉంటుంది. రైతులు, వారి భూముల డిజిటలైజేషన్‌తో పాటు పంటల కొనుగోళ్లలో పారదర్శకత కోసం ఈ విధానాన్ని అమలుచేయాలని నిర్ణయించింది. యూరియా పంపిణీకి, పీఎం కిసాన్‌కు, పత్తి కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీని తప్పనిసరి చేసింది. ఇదే బాటలో రాష్ట్ర ప్రభుత్వం నడవనున్నట్టు తెలిసింది. రాష్ట్రం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలకు ముఖ్యంగా రైతుభరోసా, యాంత్రీకరణ స్కీములకు కూడా అమలు చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. అలాగే ధాన్యం కొనుగోళ్లకు కూడా తప్పనిసరి చేయాలని యోచిస్తున్నట్టు తెలిసింది. అంటే ఒకవేళ యాసంగిలో ప్రభుత్వం రైతుభరోసా జమ చేస్తే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తయిన రైతులకు మాత్రమే వర్తిస్తుంది.

# ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు..

### మూడు రోజుల సమ్మె నేపథ్యంలో నిర్ణయం




హైదరాబాద్,సెప్టెంబర్-23
వచ్చే ఆదివారం, సెప్టెంబర్ 27న దేశంలోని బ్యాంకులు పనిచేయనున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకులు ఆదివారం కూడా పని చేస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబర్ 28-30 వరకు మూడు రోజులపాటు బ్యాంకు సిబ్బంది సమ్మె చేయబోతున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించిన సంగతి తెలిసిందే.వరుసగా మూడు రోజులపాటు బ్యాంకులు పని చేయకపోవడం వల్ల వినియోగదారులకు ఇబ్బంది కలుగుతుందని, అందువల్ల ఆదివారం సెలవు రోజైనప్పటికీ బ్యాంకులు పనిచేసేలా నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ప్రజల బ్యాంకింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. బ్యాంకులు, ఏటీఎంలు సెప్టెంబర్ 27 వరకు పూర్తిస్థాయిలో పని చేయాలని ఇటీవల ఆర్బీఐ ఆదేశించింది. ఈ నెల 26 నాలుగో శనివారం బ్యాంకులు పని చేయవు. అలాగే, 27వ తేదీ ఆదివారం సెలవు. ఆ తర్వాత 28, 29, 30.. ఇలా మూడు రోజులు సమ్మె.దీంతో వరుసగా ఐదు రోజులు సెలవులు రావడం వల్ల వినియోగదారులు ఇబ్బంది పడతారు. అందుకే..సెప్టెంబర్ 27, ఆదివారం బ్యాంకులు పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి ఆర్బీఐ కూడా ఆమోదం తెలిపింది. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మాత్రమే ఆదివారం పని చేస్తాయి. సమ్మె వల్ల కలిగే ఇబ్బందుల గురించి వివిధ బ్యాంకులు ముందుగానే వినియోగదా రులకు సమాచారం అందిస్తున్నాయి. వినియోగదారులు కూడా ఈ సమ్మెకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

# రాష్ట్రంలో 3 రోజులుభారీ వర్షాలు..

- తీరం వైపు తీవ్ర వాయుగుండం
- నేటి అర్ధరాత్రి కళింగపట్నం దక్షిణంవైపు తీరం దాటే చాన్స్
- పలు రాష్ట్రాల్లో నైరుతి నిష్క్రమణ



హైదరాబాద్,సెప్టెంబర్-23
పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉన్నదని హైదరాబాద్ వాతావారణశాఖ తెలిపింది. గోపాల్‌పురం-కళింగ పట్టణానికి సమీపంలో తీవ్ర వాయుగుండంగా బలపడి బుధవారం అర్ధరాత్రి కళింగపట్నం దక్షిణ తీరాన్ని దాటే అవకాశం ఉన్నదని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో తెలంగాణలో గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి నుంచి రాష్ట్రంలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మంతోపాటు పెద్దపల్లి, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నట్టు చెప్పారు. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశమున్నట్టు పేర్కొన్నారు. ఇక ఈనెల 26న ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు కురిసే పరిస్థితులున్నాయని అధికారులు అంచనా వేశారు. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మోస్తరు వానలు కురువొచ్చని అంచనా వేస్తున్నారు.

# దసరాకు 2 డీఏలు.. పది రోజుల్లో పీఆర్సీ నివేదిక..

- ఆపై నిర్ణయం.. ఉదయం నుంచి చర్చల పేరిట హైడ్రామా.. ఉత్కంఠ
- సీపీఎస్‌పై ప్రత్యేక కమిటీ వేస్తామని ప్రభుత్వం హామీ
- ఆందోళన విరమించినట్టు ఉద్యోగ జేఏసీ ప్రకటన
- ఉదయం నుంచి చర్చల పేరిట హైడ్రామా.. ఉత్కంఠ



హైదరాబాద్, సెప్టెంబర్ 23 : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సంజయ్‌జాజుతో ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు బుధవారం రాత్రి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా దసరాకు రెండు డీఏలను ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. పది రోజుల్లో పీఆర్సీ నివేదిక తెప్పించుకుని తదుపరి ప్రక్రియను ప్రారంభిస్తామని, సీపీఎస్ (కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్)పై కమిటీ ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చింది. అదేవిధంగా పెండింగ్ బిల్లుల పరిష్కారానికి చర్యలు చేపడుతామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చినట్టు జేఏసీ నేత మారం జగదీశ్వర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆందోళన కార్యక్రమాలను విరమిస్తున్నట్టు ప్రకటించారు. ఉద్యోగ సంఘాల నేతలతో బుధవారం ఉదయం సీఎస్ సంజయ్‌జాజు సచివాలయంలో భేటీ అయ్యారు. చర్చలు నిర్వహించారు. దీంతో చర్చలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. 15 లక్షల మంది ఉద్యోగులు ఏం జరుగుతుందోనని ఉత్కంఠగా ఎదురుచూశారు. సీఎస్ స్థాయిలో చర్చలు జరుగడంతో ఏదో పరిష్కారం లభిస్తుందని ఆశించారు. కానీ ఆ చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఉద్యోగుల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకాయి. సోషల్‌మీడియా వేదికగా టీచర్లు, ఉద్యోగులు, పెన్షనర్లు సర్కార్‌పై దుమ్మెత్తిపోశారు. ప్రభుత్వం చర్చల పేరిట నమ్మించి మోసం చేసిందని ఫైర్ అయ్యారు. అదేసమయంలో ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకత్వం చర్చల అనంతరం అత్యవసరంగా భేటీ అయి అక్టోబర్ రెండు నుంచీ సత్యాగ్రహ దీక్షలకు దిగుతామని హెచ్చరించింది. సర్కార్ దిగి వచ్చే వరకు నిరవధికంగా దీక్షలు చేపడుతామని ప్రకటించింది.ఉదయం నుంచి జరిగిన ఈ పరిణామాలపై ఇంటెలిజెన్స్ అధికారులు సీఎం, ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించినట్టు సమాచారం. ఉద్యోగుల ఆగ్రహం ఉద్యమ రూపం దాల్చే అవకాశముండటంతో నిఘావర్గాలు సర్కార్‌ను అప్రమత్తం చేసినట్టు తెలిసింది. చర్చలకు ఆహ్వానించి నాలుగు కీలక డిమాండ్లను పరిష్కరించకపోవడం.. పలుదఫాలుగా జరిపిన చర్చలు విఫలం కావడంతో ఉద్యోగులంతా గుర్రుగా ఉన్నట్టు సర్కార్‌కు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. ఇది తేలిగ్గా తీసుకునే అంశం కాదని.. ఉద్యోగుల్లో అసంతృప్తి జ్వాలతో సర్కార్‌కు తలనొప్పులు తప్పవని సూచించినట్టు తెలిసింది. రాబోయే రోజుల్లో కీలక ఎన్నికలుండటంతో వాటిపై ప్రభావం చూపుతుందని నివేదికల్లో ప్రస్తావించినట్టు సమాచారం. దీంతో సర్కార్ హుటాహుటిన రాత్రివేళ మరోసారి చర్చలకు పిలిచింది. అందుబాటులో ఉన్న ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలను ఆహ్వానించింది. డిప్యూటీ సీఎం రంగంలోకి దిగారు. జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్చార్డీలో సీఎస్ సంజయ్‌జాజుతో కలిసి మరోసారి ఉద్యోగ నేతలతో చర్చించారు. దసరాకు డీఏల విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

# (మొదటిపేజీ తరువాయి)

## 'ఇన్వెస్ట్ తెలంగాణ'కు పకడ్బందీ ఏర్పాట్లు

ఎక్కువగా ఉన్న దేశాలు, నగరాలు, రంగాలను గుర్తించి దేశీయ, అంతర్జాతీయ రోడ్‌షోలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి మంత్రిమండలి ఉపసంఘానికి నివేదించాలని ఆదేశించారు. ప్రతినిధుల స్పందనను అనుసరించి అవసరమైతే ప్రస్తుతం అనుకుంటున్న 4 సభా ప్రాంగణాల(హాల్స్)ను 6 లేదా 8కి పెంచేందుకు సిద్ధంగా ఉండాలని భట్టి సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సాగుకు ఆరు గంటల కరెంటే!

ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో సుమారు 400 మెగావాట్లే ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో 270 మెగావాట్ల సామర్థ్యం ఉన్న యూనిట్ నిలిచిపోయిందన్నారు. జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ 1,200 మెగావాట్ల సామర్థ్యం కలిగి ఉండగా.. సుమారు 544 మెగావాట్ల స్థాయిలోనే ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు.విద్యుత్తు సంక్షోభానికి ప్రధాన కారణాల్లో సింగరేణి బొగ్గు సరఫరా వ్యవస్థ కూడా ఒకటని కేటీఆర్ ఆరోపించారు. జెన్‌కోకు నాణ్యమైన బొగ్గును అందించాల్సిన సింగరేణి.. తక్కువ నాణ్యత కలిగిన జి-13, జి-14 గ్రేడ్ బొగ్గును సరఫరా చేస్తున్నదని అన్నారు. నాసిరకం బొగ్గు వినియోగంతో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం తగ్గడంతో రూ.2,900 కోట్ల ప్రజాధనం నష్టపోయిందని పేర్కొన్నారు. కాగా 'ప్రత్యేక ఓటర్ల సవరణ(సర్)' ప్రక్రియ నేపథ్యంలో ఎన్నికల సంఘం పనితీరుపై ఇప్పుడు తీవ్రమైన విశ్వాస సంక్షోభం నెలకొందని కేటీఆర్ ఆరోపించారు. సర్ ప్రక్రియపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలు అనేక ప్రశ్నలు, అనుమానాలను రేకెత్తిస్తున్నాయన్నారు. దీన్ని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రక్రియపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి నిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

## అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు..

లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువు లు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ప్రతి జిల్లాలో 24 గంటలూ అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ సహా యం అం దించాలని కలెక్టర్లను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదు లపై వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజలు అత్యవస రమైతే తప్ప బయటకు రావద్దని, వాగులు, చెరువులు, వరద ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

## న్యాయవాదులపై దాడి..




హైకోర్టు రాజేం ద్రనగర్ డీసీపీకి ఆదేశాలు జారీచేసింది. 22న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజీని ధ్రువీకరణ పత్రంతో సహా పెన్‌డ్రైవ్‌లో అందజేయాలని సూచించింది. ఈ ఉత్తర్వులను ప్రతివాదులైన పోలీస్ అధికారులకు తెలియజేసి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని హోంశాఖ తరఫు న్యాయవాదికి ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.వృత్తిపరమైన పని కోసం ఇద్దరు న్యాయవాదులు అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా.. ఆ సమయంలో పోలీసులు ఇతర కేసుల్లోని నిందితులను విచారిస్తున్నారు. ఆ దృశ్యాలను న్యాయవాదులు చిత్రీకరించేందుకు ప్రయత్నించటంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు తమపై దాడిచేశారని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని పేర్కొంటూ సదరు న్యాయవాదులు హైకోర్టులో బుధవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టీ మాధవీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. హోంశాఖ తరఫు న్యాయవాది వాదిస్తూ.. జరిగిన ఘటనపై పోలీసులు క్షమాపణలు తెలియజేశారని గుర్తుచేశారు. వాదనలు విన్న ధర్మాసనం.. సీసీటీవీ ఫుటేజీని సమర్పించాలని రాజేంద్రనగర్ డీసీపీకి ఆదేశాలు జారీచేసింది.

## రేవంత్ పాలనలో అంధకారంలోకి తెలంగాణ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** రాష్ట్రంలోని రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ సీనియర్ నేతల ఆధ్వర్యంలో ఆరు బృందాలు గురువారం విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ల పరిశీలనకు వెళ్తాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రకటించారు. తెలంగాణలోని థర్మల్ పవర్‌స్టేషన్లలో నిజానిజాలను తేల్చడానికి ఈ బృందాలు వెళ్తాయని, కేంద్రాల్లో సామర్థ్యం ఉన్నా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఎందుకు విద్యుత్తును ఉత్పత్తి చేయడం లేదో ఈ బృందాలు పరిశీలిస్తాయని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లో 4,000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్నా, 400 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని విమర్శించారు. 270 మెగావాట్ల విద్యుతు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లో ఉత్పత్తి నిలిచిపోయిందని, నాణ్యత లేని బొగ్గు సరఫరా వల్ల రూ.2,900 కోట్ల ప్రజాధనం వృథా అయిందని దుయ్యబట్టారు. తెలంగాణ జెన్‌కో ద్వారా సింగరేణికి రూ.52 వేల కోట్లు బకాయి పడిందని అన్నారు.రాష్ట్రంలో విద్యుత్తు సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యం, విద్యుత్తు రంగంలో మిస్‌మేనేజ్‌మెంట్, సింగరేణి-జెన్‌కో మధ్య ఆర్థిక వ్యవహారాల్లో గందరగోళమే కారణమని విమర్శించారు. తెలంగాణభవన్‌లో బుధవారం ఎమ్మెల్సీలు ఎల్ రమణ, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు వివేకానందగౌడ్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు తాటికొండ రాజయ్య, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

## గణేష్ నిమజ్జనం వేళ భక్తులకు గుడ్ న్యూస్..

### రాత్రంతా నడవనున్న ఎంఎంటీఎస్ రైళ్లు

హైదరాబాద్ లో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నగరంలోని గణేష్ మండపాల వద్ద ఓ వైపు పూజా పురస్కారాలు, అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మరోవైపు నిమజ్జన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇక భాగ్య నగరంలోని ట్యాంక్ బండ్ పరిసరాల్లో వినాయకుడి నిమజ్జనాల సందడి ఆకాశాన్ని తాకుతోంది. భక్తుల కేరింతలు, ఆట పాటలు, డ్యాన్స్ ల నడుమ గణపయ్య నిమజ్జన కార్యక్రమాలు కోలాహలంగా సాగుతున్నాయి. ట్యాంక్ బండ్ వద్ద ప్రస్తుత వాతావరణం జాతరను తలపిస్తోంది. నవరాత్రులు పూర్తి అయిన నేపథ్యంలో భారీ సంఖ్యలో గణేష్ విగ్రహాలు ట్యాంక్ బండ్ వద్దకు తరలివస్తున్నాయి. అయితే గణేష్ నిమజ్జన సమయంలో తరలివచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని దక్షిణ మధ్య రైల్వే వారికి గుడ్ న్యూస్ చెప్పింది. నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాత్రంతా ఎనిమిది ప్రత్యేక ఎంఎంటీఎస్ రైళ్లను నడపనున్నట్లు స్పష్టం చేసింది. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఫేస్ చేయకుండా తాపీగా నిమజ్జన కార్యక్రమాన్ని వీక్షించే విధంగా ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. గణేష్ నిమజ్జనాల నేపథ్యంలో భక్తుల భద్రత, సౌకర్యం దృష్టిలో పెట్టుకుని ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల మధ్య ఈ రైళ్లు నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఇందుకు సంబంధించిన వివరాలను అధికారిక సౌత్ సెంట్రల్ రైల్వేలో ప్రచురించింది. ఆ వివరాలు చూస్తే ట్రెయిన్ నెం. +ూ౧-1 సికింద్రాబాద్ నుంచి రాత్రి 11 గంటల 50 నిమిషాలకు స్టార్ట్ అయి 12 గంటల 20 నిమిషాలకు హైదరాబాద్ లోని నాంపల్లి స్టేషన్ కు చేరుకుంటుంది. GHL-2 నాంపల్లి నుంచి రాత్రి 12 గంటల 30 నిమిషాలకు బయల్దేరి 1 గంట 20 నిమిషాలకు లింగంపల్లి చేరుకుంటుంది. GLH-3 అయితే 1 గంట 50 నిమిషాలకు లింగంపల్లి నుంచి బయల్దేరి 2 గంటల 40 నిమిషాలకు నాంపల్లి చేరుకుంటుంది. ట్రెయిన్ నెం. GHS-4 తెల్లవారుజామున 3 గంటల 30 నిమిషాలకు లింగంపల్లి నుంచి స్టార్ట్ అయి 4 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. GHL-5 చూస్తే రాత్రి 11 గంటల 10 నిమిషాలకు నాంపల్లి నుంచి స్టార్ట్ అయి 11 గంటల 55 నిమిషాలకు లింగంపల్లిలో ఆగుతుంది. ఇక ట్రైయిన్ నెం. GLF-6 చూస్తే రాత్రి 12 గంటల 10 నిమిషాలకు లింగంపల్లి నుంచి స్టార్ట్ అయి 1 గంట 50 నిమిషాలకు ఫలక్ నుమాకు చేరుకుంటుంది. అలాగే GFS-7 చూస్తే రాత్రి 2 గంటల 20 నిమిషాలకు ఫలక్ నుమా నుంచి బయల్దేరి 3 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. +ూ౧-8 తెల్లవారుజామున 4 గంటలకు సికింద్రాబా ద్ నుంచి స్టార్ట్ అయి 4 గంటల 40 నిమిషాలకు నాంపల్లికి చేరుకుంటుంది. ఈ ఎనిమిది ప్రత్యేక ఎంఎంటీఎస్ రైళ్లు ప్రతి స్టేషన్ లో ఆగనున్నాయి. ఇక హైదరాబాద్ లో దాదాపు 1.5 లక్షల గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేయాల్సి ఉన్నట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో నగర వ్యాప్తంగా పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించారు.

## ఆదిలాబాద్ రిమ్స్‌లో శిశువుల మరణాలపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటో కేసు..




**హైదరాబాద్,సెప్టెంబర్-23**
ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో శిశువుల మరణాలకు సంబంధించిన ఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (TGHRC) సుమోటోగా కేసును స్వీకరించింది. ఈ ఘటనకు సంబంధించి రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ (SNCU) వార్డులో విద్యుత్ వ్యవస్థ, ఫైర్ అలారం, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర తరలింపు ఏర్పాట్లు, నిర్వ హణ (మెయింటెనెన్స్), భద్రతా చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని కమిషన్ ఆదేశించింది. అలాగే ప్రమాదానికి దారితీసిన పరిస్థి తులు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, ఘటన అనంతరం చేపట్టిన సహాయక చర్యలపై పూర్తి నివేదికను సమర్పిం చాలని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిని కమిషన్ ఆదేశించింది. శిశువుల భద్రతకు సంబం ధించిన అంశాల్లో తీసుకున్న ముందస్తు చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం తదితర వివరాలను నివేదికలో పొందుపరచాలని కమిషన్ సూచించింది. ఈ కేసుపై తదుపరి విచారణను అక్టోబర్ 27వ తేదీకి కమిషన్ వాయిదా వేసింది.

## పాలకుడి పాపం.. పాలమూరుకు ద్రోహం..



- నీటి నిర్వహణలో సర్కార్ విఫలం
- గురువుకు కృష్ణా, గోదావరి జలాలను గురుదక్షిణగా అప్పగించిండు
- ఖమ్మం, నల్లగొండ జిల్లాలకూ తీవ్ర అన్యాయం చేసిండు
- కాంగ్రెస్‌కు తెలిసింది కమిషన్లు వేసుడు.. కమీషన్లు తీసుకొనుడే
- మీడియాతో బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత తన్నీరు హరీశ్‌రావు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23 :** కాంగ్రెస్‌కు తెలిసింది ప్రతిపక్షాల మీద కమిషన్లు వేసుడు లేదా 30% కమీషన్లు తీసుకొనుడు మాత్రమేనని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని బుధవారం ఆయన పరామర్శించారు. తిరుగు ప్రయాణంలో జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నీటి నిర్వహణలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుత కరువు ఎల్ నినో వల్ల కాద ని, రేవంత్‌రెడ్డి తెచ్చిన కరువని, కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు. మోటర్లు ఆన్ ఆఫ్ చేయవద్దని ఇంజినీరింగ్ నిపుణులు ఎంత మొత్తుకున్నా సర్కార్ పట్టించుకోవడం లేదని అన్నారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నడిపితే వాటి సామర్థ్యం దెబ్బతింటుందని, ఇలా చేయడం వల్లే కల్వకుర్తిలో ఒక మోటర్ కాలిపోయిందని అన్నారు.కృష్ణా జలాల వినియోగంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తాత్కాలిక వాటా కింద మనకు 34% వాడుకునే హక్కు ఉన్నదని కానీ 2024-25లో 28%, 2025-26లో కేవలం 25% వాటా మాత్రమే వాడుకున్నట్టు తెలిపారు. మన హక్కుగా ఉన్న వాటాను కూడా వాడుకోలేని చేతగాని ప్రభుత్వమని విమర్శించారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్ జనరేషన్‌కు వాడిన నీటిని కూడా ఇందులో కలుపుతున్నారని, రైతులు వాడుకుంటేనే.. పొలాలకు ఇస్తేనే అది లెక్కలోకి వస్తుందని అన్నారు. సర్కార్ వైఫల్యం వల్ల పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద క్రాప్ హాలిడే ఇచ్చారని, ఏపీలో మాత్రం క్రాప్ హాలిడే లేదని అన్నారు. 88 టీఎంసీల నీళ్లు వాడినట్టు ఉత్తమ్ చెప్తున్నారని, ఎక్కడ వాడామో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ రిజర్వాయర్లు, చెరువులు నింపారు, ఎక్కడ పంటలకు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు.

## రాజకీయ పాటలు వినిపిస్తే కేసులు తప్పవు

- సీపీ సజ్జనార్
- సోషల్ మీడియా హ్యాండిల్లను గుర్తిస్తున్నామని బెదిరింపు
- గణేశ్ నిమజ్జనంలో కేసీఆర్ పాటలతో సర్కార్ ఉక్కిరి బిక్కిరి



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** రాష్ట్రంలో ఇందిరమ్మ పేరుమీద సాగిస్తున్న మహాద్భుత పాలనలో మరో విస్మయకర విషయమిది! ఇకపై మీరు ఎక్కడ, ఏ పాటలు పెట్టుకోవాల్నో పోలీసు శాఖే నిర్ణయించబోతున్నది. సీపీ సజ్జనార్ తాజా ప్రకటన ప్రభుత్వ అసహనాన్ని, పోలీసుశాఖ అత్యుత్సాహాన్ని మరోసారి వెల్లడించింది. వినాయక నిమజ్జన కార్యక్రమంలో రాజకీయ పార్టీల పాటలు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ తెలిపారుఆ పాటల ప్లే చేసిన వీడియోలను సోషల్‌మీడియాలో పెట్టిన హ్యాండిల్స్‌ను ఐడెంటిఫై చేస్తున్నామని బాహాటంగానే బెదిరింపులకు దిగారు. వినాయక నిమజ్జనం సందర్భంగా కేసీఆర్ పాటలు పెడుతున్న వారిని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు ఉన్నాయని తెలుస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తన స్వామిభక్తిని చాటుకునేందుకు ఏనాడూ వెనుకాడని అధికారిగా పేరున్న సీపీ నోటి నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం.రాష్ట్రవ్యాప్తంగా వినాయక నిమజ్జనాల్లో కేసీఆర్ గారి పాటలు మార్మోగాయి. ప్రత్యేకించి, హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద అటు కేసీఆర్ కట్టిన సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, ఇటు అమర జ్యోతి వాటిమధ్య గుండా వినాయక శోభాయాత్ర పోతున్నప్పుడు యువత, మహిళలు కేసీఆర్ పాటలు పెట్టి నృత్యాలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఎక్కడ చూసినా, ఈ వీడియోలే కనిపిం చాయి. ఉలిక్కిపడిన రేవంత్ సర్కార్.. ఆ మార్గంలో భారీగా పోలీసు బలగాలను మోహరించింది. డీజేలను నిషేధించింది. వచ్చిన అక్కడ నిలుపనీ యకుండా, వాహనా లను వచ్చినట్టు బలవంతంగా ముందుకు పంపిస్తున్నది. కొందరు పోలీసులు కేసీఆర్ పాటలు పెట్టిన యువకులను లాఠీలతో కొడుతున్న వీడియోలు కూడా ఇటీవల వైరల్ అయ్యాయి. అయినప్పటికీ ఆ పిల్లచేష్టలు.. జనం మదిలోంచి కేసీఆర్‌ను చెరపలేకపోయాయి. కేసీఆర్ చేసిన మంచి కండ్లముందు కనిపిస్తుంటే, ఆయనపై అభిమానం ఉప్పొంగుతుంటే.. రెట్టించిన ఉత్సాహ ంతో యువతీ యువకులు కేసీఆర్ పాటలు పాడుతు న్నారు. ఈ క్రమంలో తీవ్ర ఆత్మన్యూనతను ఎదుర్కొంటున్న ప్రభుత్వం తరఫున హైదరాబాద్ సీపీ సజ్జనార్ రంగంలోకి దిగినట్టున్నారు.బుధవారం మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధామిస్తూ పాటల ప్రస్తావన తెచ్చారు. 'గణేశ్ నిమజ్జనంలో రాజకీయ పాటలు పెడుతున్నవారిపై మేం కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఎవరెవరు పాటలు పెడుతున్నారో డాక్యుమెంట్ చేశాం. వాటి వెనుక ఎవరున్నారనే సమాచారం తీసుకుంటున్నాం. ఆ వీడియోలు పోస్టు చేస్తున్న సోషల్‌మీడియా హ్యాండిళ్ల వివరాలనూ సేకరిస్తున్నాం' అని సజ్జనార్ తెలిపారు. అయితే పోలీసుల అతిపై సోషల్‌మీడియాలో ప్రజలు విరుచుకుపడుతున్నారు. వినాయక నిమజ్జనంలో ఏ పాటలు పెట్టాల్నో కూడా పోలీసులే నిర్ణయించడమేమిటని వారు మండిపడుతున్నారు.

## ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్లకు అంగీకారం

### సమస్యలపై ప్రభుత్వం సానుకూలం: టీజీజేఏసీ



**హైదరాబాద్,సెప్టెంబర్-23**
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో టీజీజేఏసీ (తెలంగాణ ఉద్యోగ జేఏసీ) ప్రతినిధులు జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగులు (పెన్షనర్లు) ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నాలుగు కీలక డిమాండ్లపై అంగీకారం తెలిపిందని టీజీఈజేఏసీ వెల్లడించింది. జేఏసీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం...ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. దసరా పండుగ సందర్భంగా రెండు డీఏలను ఒకేసారి విడుదల చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అక్టోబర్ 1వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం తెలుపుతామని స్పష్టం చేసింది. ఈ నెలాఖరులోగా పీఆర్సీ నివేదికను తెప్పించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అనంతరం పీఆర్సీపై నిర్ణయం తీసుకునే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లనుంది. పెండింగ్ బిల్లుల చెల్లింపుల ప్రక్రియను మార్చి నాటికి పూర్తిగా పూర్తి చేస్తామని ప్రభుత్వం తెలిపింది.నూతన పింఛను విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి, పాత పింఛను విధానం అమలుపై అధ్యయనం చేయడానికి మూడు నెలల కాలపరిమితితో కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అలాగే 01-09-2004 ఉద్యోగుల సమస్యకు కూడా పరిష్కారం లభించనుంది.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలం : టీజీజేఏసీ

**హైదరాబాద్,సెప్టెంబర్-23**
రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని టీజీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును టీజీజేఏసీ నిరంతరం పర్యవేక్షిస్తుందని మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాల నేపథ్యంలో రేపు హైదరాబాద్‌లో జరగాల్సిన టీజీజేఏసీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని వాయిదా వేస్తున్నామని, అందువల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎవరూ రేపు హైదరాబాద్‌కు రావొద్దని వారు విజ్ఞప్తి చేశారు.

## కల్వకుర్తి ఎత్తిపోతల మోటర్లను ఆన్ చేసిన రేవంత్ సర్కార్

**మహబూబ్‌నగర్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పంపుల ను ఇన్నాళ్లు బంద్ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉదయం హడావిడిగా ఆన్ చేసింది. కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి నీ పరామర్శించడానికి వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంపులను ఆన్ చేసింది.దీంతో కాలువలో నీళ్లు నిండుగా ప్రవహిస్తున్నాయి. ఐతే గుడిపల్లి రిజర్వాయర్ వద్ద కూడా పంపులను ఆన్ చేస్తారా? లేదా అనేది సందిగ్ధంగా మారింది. ఇది ఇలా ఉండగా మళ్లీ హరీశ్ రావు వెళ్లి వచ్చాక పంపులు నడిపిస్తారా ? మళ్లీ బంద్ చేస్తారో అని రైతులు చర్చించుకుంటున్నారు.

## 25న నిమజ్జనం.. ఐదు జిల్లాలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్,సెప్టెంబర్-23** వినాయక నిమజ్జనం సందర్భంగా ఈనెల 25న తెలంగాణ ప్రభుత్వం సెలవు దినాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రకటించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.శుక్రవారం వినాయన నిమజ్జనం పురస్కరించుకుని హైదరాబాద్--సికింద్రా బాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్,మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించింది.ఈ సెలవుకు బదులుగా నవంబర్ 14న పనిదినంగా పరిగణించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# డీఏలు పెండింగ్

- పంజాబ్ ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం!
- చీఫ్ సెక్రటరీకి సమన్లు జారీ..
- కోర్టు ఆదేశాల ఉల్లంఘనపై విచారణ!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్–23**
పంజాబ్ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న డీఏ/డీఆర్ చెల్లింపుల వ్యవహారంలో పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అప్పీల్‌లోని సాంకేతిక లోపాలను సరిదిద్దడంలో ప్రభుత్వం విఫలం కావడంపై ధర్మాసనం మండిపడింది. కోర్టు ఉత్తర్వుల అమలును కావాలనే ఆలస్యం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అభిప్రాయపడుతూ, పంజాబ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ వచ్చే నెల 5న స్వయంగా కోర్టుకు హాజరుకావాలని సమన్లు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి అశ్వని కుమార్ మిశ్రా, న్యాయమూర్తి రోహిత్ కపూర్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది.

## ప్రభుత్వ తీరుపై న్యాయస్థానం వ్యాఖ్యలు!

"మీరు వేస్తున్న వ్యూహాలు మాకు అర్థమవుతున్నాయి. ఇక్కడ ఒక న్యాయపరమైన ఉత్తర్వు అమలులో ఉంది. మీరు ఎంత ప్రజా ప్రయోజనంతో వ్యవహరిస్తున్నారో స్పష్టంగా కనిపిస్తోంది. మీకు సుప్రీం కోర్టులో అప్పీల్ చేసుకునే పూర్తి హక్కు ఉంది. కానీ, అప్పీల్‌ను త్వరితగతిన విచారణకు తెచ్చుకోకుండా, సమయాన్ని వృథా చేస్తూ కొత్త నెపాలు వెతకడాన్ని మేము అనుమతించము" అని జస్టిస్ మిశ్రా రాష్ట్ర ప్రభుత్వ తరఫు న్యాయవాదిని హెచ్చరించారు. నిరవధికంగా వాయిదా వేస్తూ కోర్టు ఉత్తర్వులను దాట వేయడం తగదని, ప్రభుత్వం చట్టపరమైన చర్యలను వేగంగా చేపట్టాలని స్పష్టం చేసింది. అయితే, ఈలోగా సుప్రీంకోర్టు నుంచి ఏవైనా మధ్యంతర ఉత్తర్వులు పొందే వెసులుబాటును కూడా ధర్మాసనం గుర్తుచేసింది.

## కేసు నేపథ్యం!

పంజాబ్‌లో పనిచేస్తున్న అఖిల భారత సర్వీసు (IAS, IPS, IFS) అధికారులకు ఇస్తున్నట్లే, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కూడా పెండింగ్‌లో ఉన్న డిఏ/డిఆర్ బకాయిల న్నింటినీ వెంటనే విడుదల చేయాలని ఈ ఏడాది ఆగస్టు 3న హైకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. అంతేకాకుండా, ఈ బకాయిలు చెల్లించే వరకు ప్రింట్ మీడియాలో భారీ ప్రకటనలు ఇవ్వడం వంటి అనవసరమైన ఖర్చులపై నిషేధం విధించింది. ఈ ఉత్తర్వుల అమలు నివేదికను ఆగస్టు 31 నాటికి దాఖలు చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించింది. అయితే, పంజాబ్ ప్రభుత్వం ఈ తీర్పును సవాలు చేస్తూ సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. కానీ అప్పీల్‌లోని సాంకేతిక లోపాలను సరిదిద్దకపోవడంతో అది విచారణకు రాకుండా పెండింగ్‌లో పడింది.

## సంపాదకీయం

## పిటిషనర్ల తరపున బలమైన వాదనలు!

విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు సీనియర్ అడ్వకేట్ కోర్టు దృష్టికి కొన్ని సంచలన విషయాలను తీసుకువచ్చారు. తమ అనుమతి లేకుండా కోర్టు ఉత్తర్వులను అమలు చేయవద్దంటూ పంజాబ్ ఆర్థిక శాఖ అన్ని శాఖలకు అంతర్గత ఉత్తర్వులు జారీ చేసిందని కోర్టుకు తెలిపారు. కోర్టు స్పష్టమైన నిషేధం విధించినప్పటికీ, పంజాబ్ ప్రభుత్వం జమ్మూ, అహ్మదాబాద్ వంటి ఇతర రాష్ట్రాల వార్తాపత్రికలలో పూర్తి పేజీ ప్రకటనలు ఇచ్చిందని ఆధారాలతో సహా చూపించారు. ఉద్యోగులు కోర్టు ఆదేశాల అమలు కోసం అధికారులను కలుస్తున్న సందర్భాన్ని సయోధ్య కుదుర్చుకుంటున్నట్లు ప్రభుత్వం నాటకం ఆడుతోందని తెలిపారు. ఈ విమర్శలపై పంజాబ్ అదనపు అడ్వకేట్ జనరల్ స్పందిస్తూ, ఉద్యోగుల సమస్యను సౌహార్దపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. సుప్రీంకోర్టులోని అప్పీల్ లోపాలను సరిదిద్దడానికి మరో రెండు వారాల సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. అయితే, ఇప్పటివరకు ఈ వ్యవహారంలో కంప్లయన్స్ అఫిడవిట్ (అమలు నివేదిక) సమర్పించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం, అక్టోబర్ 5న చీఫ్ సెక్రటరీ స్వయంగా విచారణకు హాజరుకావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## స్పష్టమైన హెచ్చరిక!

ఉద్యోగులు, పెన్షనర్లకు చట్టబద్ధంగా చెల్లించాల్సిన డీఏ/డీఆర్ లను నిలిపివేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై గతంలో పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి, తాజాగా పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి హైకోర్టులు గట్టి షాక్ ఇచ్చాయి. పెండింగ్ డిఏ బకాయిలు చెల్లించే వరకు ప్రకటనలు, ఉచిత పథకాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకూడదని, అప్పటివరకు ఎలాంటి అనవసర వ్యయాలూ చేయరాదని ఆంక్షలు విధిస్తూనే, కోర్టు ఉత్తర్వుల అమలును వాయిదా వేస్తున్నందుకు పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సమన్లు కూడా జారీ చేసింది. రాజకీయ ప్రయోజనాల కోసం బడ్జెట్‌ను మళ్లిస్తూ, ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న పలు రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానాల తీర్పులు ఓ బలమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి.

# మందు బాబులకు షాక్

- ఈ ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు బంద్, తాజా ఆదేశాలు..!!

మందు బాబులకు బిగ్ అలర్ట్. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మద్యం దుకాణాలను మూసి వస్తే ఆదేశాలు జారీ అయ్యాయి. హైదరాబాద్ సహా నిమజ్జన వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించే అన్ని ప్రాంతాల్లోనూ వైన్ షాప్స్ ను మూసివేస్తున్నారు. ప్రధానంగా హైదరాబాద్ పరిధిలో వినాయక నిమజ్జన సమయంలో మందు దుకాణాలతో పాటుగా బార్లు అన్నింటినీ మూసివేయాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసారు. కల్లు దుకాణాలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని స్పష్టం చేసారు. తెలంగాణలో గణేశ్ నిమజ్జన శోభాయాత్రల నేపథ్యంలో పోలీసులు మద్యం విక్రయాలపై కఠిన ఆంక్షలు విధించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వైన్‌షాపులు, బార్లు, కల్లు దుకాణాలను మూసివేయాలని స్పష్టం చేసారు. హైదరాబాద్ వ్యాప్తంగా అన్ని వైన్ షాపులు, బార్లు మరియు మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, శుక్రవారం (సెప్టెంబర్ 25) ఉదయం 6:00 గంటల నుంచి శనివారం (సెప్టెంబర్ 26) ఉదయం 6:00 గంటల వరకు ఈ నిబంధన కఠినంగా అమల్లో ఉంటుంది. నిమజ్జన శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాలు మరియు సున్నితమైన ప్రాంతాల్లో శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొత్త ఆయుధం ఉందన్న ఇరాన్

## హౌతీలతో అమెరికా రాజీ ?



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** సౌదీ అరేబియాకు మద్దతుగా ఎమెన్‌లోని హౌతీ తిరుగుబాటు దార్లకు పట్టున్న ప్రాంతాలపై దాడులకు ఆదేశించిన ట్రంప్, మిలిటరీ అన్ని రకాల ఆయుధాలను సిద్ధం చేసిన తరువాత చివరి క్షణంలో ఆపండని చెప్పాడు. మరోవైపున ఓమన్ మధ్యవర్తిత్వంలో హౌతీలతో అమెరికా ఒక అవగాహనకు వచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి.దీన్ని బట్టి పశ్చిమాసియా సంక్షోభంలో అమెరికాలో తలెత్తిన గందరగోళం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్ మొత్తాన్ని లేపివేస్తానని ట్రంప్ మరోసారి కోతలు కోశాడు. అదే జరిగితే ఊహించని కొత్త ఆయుధాలతో పశ్చిమాసియాలోని అమెరికా, ఇతర కొత్త లక్ష్యాలపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. బుధవారం నుంచి ఇరాన్ ఎయిర్‌లైన్స్ కార్యకలపాలను ప్రపంచ వ్యాపితంగా స్థంభింప చేస్తామని ట్రంప్ బెదరించాడు. తాము సౌదీ నౌకలు, ఇతర లక్ష్యాలపై తప్ప అమెరికా ఇతర దేశాల వాటి జోలికి వెళ్లటం లేదని హౌతీలు ప్రకటించారు. ఇది వ్యూహాత్మక నిర్ణయం అన్నది స్పష్టం. వారిపై దాడుల ఆలోచన విరమించటంతో ఎర్ర సముద్ర ప్రాంతం, ఎమెన్‌లోని అనేక కీలక ప్రాంతాలను వారు తమ ఆధీనంలోకి తెచ్చుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి.తమ తరపున మిలిటరీ చర్యలకు పాల్పడాలని కొద్ది రోజుల క్రితం సౌదీ చేసిన వినతిని వాషింగ్టన్ తిరస్కరించింది.అయితే సౌదీ రాజు మహమ్మద్ బిన్ సల్మాన్(ఎంబిఎస్) గురువారం నాడు మరోసారి చేసిన వినతి మేరకు శుక్రవారం నాడు ట్రంప్ సమ్మతించి దాడులకు సిద్ధం కావాలని ఆదేశించాడు. విమానాల్లోకి బాంబులు, ఇతర మారణాయుధాలను సిద్ధం చేసి ఎగరటానికి సిద్ధం అవుతున్న సమయంలో ఆదివారం నాడు ఆపివేశాడు. గత బుధవారం నాడు తన సలహాదారులతో మాట్లాడుతూ హౌతీసౌదీ పోరులో దూరటం తనకు ఇష్టం లేదని చెప్పిన పెద్ద మనిషి తరువాత అంగీకరించి, వెనక్కు తగ్గిన మధ్యలో ఏం జరిగిందన్నది ఆసక్తికరం. తమకు పట్టున్న ప్రాంతాల నుంచి అమెరికా, ఇతర దేశాల నౌకల మీద ఎలాంటి దాడులు చేసేది లేదని, ఒక్క సౌదీ అరేబియా మీదనే తమ గురి అని హౌతీలు చెప్పారు. ఈనెల పన్నెండున ఐర్లండ్ పర్యటనలో వారు తమ మీద దాడులు చేసేది లేదని చెప్పినట్లు ట్రంప్ స్వయంగా చెప్పాడు.అయినప్పటికీ సౌదీ నుంచి వచ్చిన వత్తిడి కారణంగా ఊగిసలాటను ప్రదర్శించాడు. సౌదీకి సాయాన్ని నిరాకరిస్తే రానున్న రోజుల్లో ఆ విషయాన్ని అది గమనంలో ఉంచుకొని వ్యవవహరిస్తుందని అమెరికా మాజీ అధికారి ఒకరు ట్రంప్ యంత్రాంగాన్ని హెచ్చరించాడు.గత కొద్ది రోజులుగా ఎర్ర సముద్ర ప్రాంతంలోని ముఖ్యమైన దీవులను, ఒక రేవును హౌతీలు స్వాధీనం చేసుకొని తమ సత్తా చాటారు. దాడుల నిలిపివేత గురించి న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఇచ్చిన వార్త తప్ప అధికారికంగా ధృవీకరించలేదు. అదే సమయంలో దాడులకు కూడా పూనుకోలేదు.సౌదీతో తమకు రక్షణ ఒప్పందం ఉందని, తమ అనుయాయులను ఎల్లవేళలా కాపాడతామని అధికారులు చెప్పటాన్ని బట్టి తిరిగి దాడులకు ఆదేశించినా ఆశ్చర్యం లేదు. ట్రంప్ అంతరంగికులలో ఎక్కువ మంది దాడుల పట్ల ఆసక్తితో లేరని మరో అధికారి చెప్పినట్లు కూడా వార్త వచ్చింది.ఇరాన్‌తో ఏదో ఒకటి తేల్చుకోవాలనే వైఖరితో ట్రంప్ ఉన్నట్లు తనతో చెప్పాడని ఫాక్స్ న్యూస్ ట్రే ఇంగెస్ట్ అనే విశ్లేషకుడు వెల్లడించాడు. పెద్ద పరిణామాలు జరిగే అవకాశం ఎంతో దూరంలో లేదని ట్రంప్ తనతో చెప్పాడని, తమ దేశాన్ని పేల్చివేయకుండా ఉండాలంటే దానికి అనుగుణంగా ఉండాలో లేదో ఇరానియన్లు తేల్చుకోవాలని ఇంగెస్ట్ అన్నాడు. ఇలాంటి వదరుబోతు మాటలను గత ఏడు నెలల్లో ఎన్నోసార్లు చూశాం. ట్రంప్ ఏం చేస్తాడో తెలియదు గానీ ఇప్పుడు దాడులకు దిగితే బాబ్ ఎల్ మండాబ్ జలసంధిని హౌతీలు దిగ్బంధిస్తే అమెరికా పార్లమెంట్ ఎన్నికల్లో అది మరింతగా ట్రంప్ ప్రతిష్ట దిగజార్చుతుందని వేరే చెప్పనవసరం లేదు. ఇప్పటికే విమాన ఇంథన కొరతతో ఐరోపా దేశాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఎర్ర సముద్ర మార్గం మసుకుపోతే సమస్య మరింతగా ముదురుతుంది.సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని కీలక ప్రాంతాలపై హౌతీలు జరిపిన క్షిపణి, డ్రోన్ దాడులతో విమానాశ్రయ సమీపంలో మంటలు చెలరేగాయి. జూలై నుంచి ప్రారంభమైన దాడులతో తొలిసారిగా శుక్రవారం రాత్రి రియాద్‌లో హెచ్చరికలు జారీ చేశారు.మరుసటి రోజు దాడులు జరిగాయి. సౌదీ చమురు కంపెనీ ఆరామ్‌కో మంటలతో పాటు నగరంలో అనేక చోట్ల పేలుడు శబ్దాలు వినిపించాయి.హౌతీల దాడుల తరువాత సౌదీ నుంచి చమురు ఎగుమతులు పడిపోవటంతో బ్రెంట్ రకం ముడి చమురు ధరలు సెప్టెంబరు 15న 109 డాలర్ల వరకు పెరిగాయి, తరువాత ఎగుమతులు పెరగటంతో సోమవారం నాడు 99 డాలర్లకు తగ్గి బుధవారం నాడు వంద డాలర్లకు 98 డాలర్లకు పడిపోయింది. ఒక వైపు బెదిరిస్తూనే ఇరాన్‌తో ఒప్పందానికి చేరువలో ఉన్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చాడు. అయితే తాము వెనక్కు తగ్గేది లేదని టెహరాన్ తన షరతులను పునరుద్ఘాటించింది.

# సీఎం డీకే శివకుమార్ చొరవతోజూరాలలకు జలకళ-



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అక్కడ ఎండిపోతున్న సాగు పంటలను కాపాడటానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. దీనికోసం కర్ణాటకలోని నారాయణపూర్ రిజర్వాయర్ నుండి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు అయిదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి ఆ రాష్ట్ర సీఎం డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. నీటి విడుదలకు అంగీకరించారు. దీనికోసం రేవంత్ రెడ్డి స్వయంగా డీకే శివకుమార్ కు ఫోన్ చేశారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రుతుపవనాలు అనుకూలించట్లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటోంది. చెరువులు, కుంటలలో నీటి మట్టాలు గణనీయంగా అడుగంటాయి. పచ్చని పైర్లు కళ్లముందే ఎండిపోతున్నాయి. చేతికి అందిన పంటను రక్షించుకోవడానికి అందుబాటులో ఉన్న నీళ్లు చాలట్లేదు. ఈ పరిస్థితుల్లో కర్ణాటక నారాయణపూర్ జలాశయంపై ఆధారపడటం మినహా తెలంగాణ ముందు ఇతరత్రా మార్గాలు లేకుండా పోయాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి.. డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడారు. అయిదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. నీటి విడుదలకు చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నీటి విడుదల ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి, అధికారికంగా ఓ వినతి పత్రాన్ని అందజేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని బెంగళూరుకు పంపింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి..డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడారు. అయిదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు.

నీటి విడుదలకు చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నీటి విడుదల ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి, అధికారికంగా ఓ వినతి పత్రాన్ని అందజేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని బెంగళూరుకు పం పింది. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, టీ మేఘా రెడ్డి, జీమధుసూదన్ రెడ్డి ఉన్నా రు. బెంగళూరులో డీకే శివకుమార్ తో భేటీ అయ్యారు వారంతా. జూరాల ప్రాజెక్టు పరిధి లోని పంటలను రక్షించేందుకు వీలుగా విడ తలవారీగా అయిదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

## రిమ్స్‌లో మృతి చెందిన పిల్లల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన రేవంత్ సర్కార్!



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** ఆదిలాబాద్ రిమ్స్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో ఇప్పటివరకు ఐదుగురు చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతి చెందిన పిల్లల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందించనున్నట్టు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఆదిలాబాద్‌లోని వివిధ హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్య పరిస్థితిని మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే పిల్లలను హైదరాబాద్‌లోని పెద్ద హాస్పిటల్స్‌కు తరలించి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. రిమ్స్‌లో 150 బెడ్ల మాతా శిశు ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టబోతున్నామని మంత్రి వెల్లడించారు. అత్యాధునిక వసతులతో ఎంసీహెచ్‌ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అయితే ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు, భద్రతా ప్రమాణాల అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలపై సమగ్ర విచారణ అనంతరం పూర్తి స్పష్టత వస్తుందని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే రిమ్స్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, అగ్నిమాపక, పోలీసు శాఖలు సమన్వయంతో స్పందించి, చికిత్స పొందుతున్న నవజాత శిశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తక్షణ చర్యలు చేపట్టారని మంత్రి తెలిపారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ప్రభావిత చిన్నారులకు అత్యవసర వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో నవజాత శిశువులు మృతి చెందడం బాధాకరమని మంత్రి తెలిపారు. ప్రభావిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అవసరమైన చోట స్థానిక ప్రైవేట్ ఆస్పత్రుల సహకారాన్ని కూడా తీసుకున్నట్లు వెల్లడించారు.

# అవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

## . TRS చీఫ్ కవిత సంచలనం



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ లో అగ్ని ప్రమాదం జరిగి ఐదుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యలేనని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రోజులు కూడా నిండని పసిపిల్లలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న జిల్లాలో ఇంత హృదయ విదాకరమైన సంఘటన జరిగితే వచ్చి చూసే తీరిక లేదా అని ప్రశ్నించారు. ఫుట్ బాల్ ఆడేందుకు, విదేశాల్లో తిరిగేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది గానీ మైనార్టీ, ఆదివాసీ చిన్నారులు చనిపోతే వచ్చి చూసే తీరిక లేకుండా పోయిందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ లో అగ్ని ప్రమాదం జరిగిన ఎస్ఎన్ సీయూను బుధవారం కల్వకుంట్ల కవిత పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును హాస్పిటల్ సిబ్బందిని, చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంగా కారణంగా చిన్నారులను కోల్పోయిన కుటుంబాలకు రూ. 50 లక్షలు పరిహారం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. నిజానికి ప్రభుత్వం ఇచ్చేది పరిహారం కాదు ఫైన్ అని అన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకే కాకుండా ప్రమాదం నుంచి బయటపడి చికిత్స పొందుతున్న చిన్నారుల కుటుంబాలకు కూడా అంతే పరిహారం ఇవ్వాలని కోరారు. వారంతా కూడా పేదవాళ్లేనని భవిష్యత్ లో ఆ పిల్లలకు వచ్చే ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని పరిహారం ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న జిల్లాలో పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటుందా అని ఆవేదన వ్యక్తం చేశారు. 30 నెలలుగా ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రి గానీ హెల్త్ మినిస్టర్ గానీ రాకపోవడం దారుణమని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హాస్పిటల్ సందర్శనకు వచ్చిన హెల్త్ మినిస్టర్ అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెప్పారు. ఏదో ఎక్స్ కర్షన్ కు వచ్చినట్లు వచ్చి కనీసం గంటన్నర కూడా లేరన్నారు. బాధితులకు భరోసా ఇవ్వడం గానీ వారి బాధను పంచుకోవటం కానీ చేయలేదని మండిపడ్డారు. పేదలైన బాధితులకు పైసా సాయం చేయకపోవడం అన్యాయమన్నారు. వచ్చారు.. చూశారు.. వెళ్లారు.. అన్నట్లుగానే మంత్రి వ్యవహారం ఉందని మండిపడ్డారు. ఈ సంఘనటలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు కచ్చితంగా మూల్యం చెల్లించకోక తప్పదని హెచ్చరించారు. రిమ్స్ లో జరిగిన హృదయవిదాకరమైన సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని అన్నారు. సరైన మెయింటెన్స్ లేకపోవటం, కావాల్సినవన్నీ నిధులు కేటాయించకపోవటంతోనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఆదిలాబాద్ రిమ్స్ లో ఇదే మొదటి సంఘటన కాదని గత ఏడాదిలో ఈ హాస్పిటల్ లో 15 వందల మంది చేరితే 204 మంది చిన్నారులు చనిపోయారని చెప్పారు. అంతకుముందు ఏడాదిలో13 వందల మంది చిన్నారులు చేరితే 174 మంది చిన్నారులు మృతి చెందారని.. అయినప్పటికీ ఈ పరిస్థితిపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి హాస్పిటల్ కు వచ్చే రోడ్లు అధ్వానంగా ఉండటంతో హాస్పిటల్ కు చేరే వరకే గర్భిణులు చనిపోతున్నారని అన్నారు. హాస్పిటల్ లో సరైన వసతులు లేక చిన్నారులు చనిపోతున్నారని చెప్పారు. 350 మంది డాక్టర్లు ఉండాల్సిన 150 మందే డాక్టర్లు ఉన్నారని.. 20 శాతం శానిటేషన్ సిబ్బందితోనే పనిచేయిస్తున్నారన్నారు. 150 ఏసీలు ఉన్న చోట ఒక్క ఏసీ మెకానిక్ లేకపోవటం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా 500 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. ఒక్క రిమ్స్ లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఇవే పరిస్థితులు ఉన్నాయన్నారు. వరంగల్ ఎంజీఎంలో పై కప్పు కూలిపోయిన సంఘటన, నాగర్ కర్నూల్ లో ఈసీజీ మెషీన్ ను ఎలుకలు కొరికి సంఘటనలు ఆమె గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో 10 శాతం హెల్త్ కు కేటాయిస్తామన్న ముఖ్యమంత్రి 5 శాతం కూడా నిధులు కేటాయించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిల్లో కూడా సగం జీతాలకే పోతుందని ఇక ప్రజలకు మెరుగైన వైద్యం ఎలా అందుతుందని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో పరిస్థితులపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# బెంగాల్‌లో విద్యార్థులు లేక ఖాళీగా స్కూళ్లు.

**పునఃప్రారంభం లేదా ఇతర పబ్లిక్ అవసరాలకు వాడకంపై సర్కార్ కసరత్తు**

**జిల్లాల వారీగా నివేదికలు కోరిన విద్యాశాఖ; పీపీపీ విధానం పూర్తి స్థాయిలో వద్దన్న మంత్రి దీపక్ బర్మన్**

బలగం టీవీ, కోల్‌కతా

పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరకపోవడంతో (జీరో ఎన్‌రోల్‌మెంట్) పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎవరూ లేని 933 ప్రభుత్వ సాయం పొందే (స్టేట్-ఎయిడెడ్) పాఠశాలలను ప్రభుత్వం మూసివేసింది. ఈ పాఠశాలలను భౌతికంగా తనిఖీ చేసి, వాటిని తిరిగి ప్రారంభించే అవకాశాలను పరిశీలించాలని, లేదా ఆ మౌలిక వసతులను ఇతర ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలని విద్యాశాఖ జిల్లా యంత్రాంగాలను ఆదేశించింది.

ఈ మేరకు విద్యాశాఖ అదనపు ముఖ్య కార్యదర్శి బినోద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడం వల్ల ప్రజల సొమ్ముతో నిర్మించిన భవనాలు, మౌలిక సదుపాయాలు వృధాగా మారుతున్నాయని విద్యాశాఖ మంత్రి దీపక్ బర్మన్ తెలిపారు.

ప్రభుత్వ చర్యలు & నిబంధనలు:

ఉన్నత స్థాయి కమిటీలు: ప్రతి జిల్లా కలెక్టర్ (డీఎం) అధ్యక్షతన జిల్లా విద్యాధికారి (డీఈఓ), జిల్లా ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ సభ్యులుగా కమిటీలను ఏర్పాటు చేయనున్నారు.

మౌలిక వసతుల లెక్కింపు: ఈ కమిటీలు జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లను సందర్శించి భవనాలు, తరగతి గదులు, భూమి, మౌలిక వసతుల స్థితిగతులు మరియు యాజమాన్య హక్కులపై నివేదిక తయారు



చేస్తాయి.

ప్రత్యామ్నాయ వినియోగం: ఖాళీగా ఉన్న ఈ స్కూల్ భవనాలను శిక్షణా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కేంద్రాలు లేదా సామాజిక భవనాలుగా మార్చే అవకాశాలను పరిశీలిస్తారు.

30 రోజుల్లో నివేదిక: స్కూలు పునరుద్ధరణ లేదా ప్రత్యామ్నాయ వినియోగంపై 30 రోజుల్లోగా సమగ్ర నివేదికను అందించాలని విద్యాశాఖ కమిటీలను ఆదేశించింది.

విద్యా హక్కు పరిరక్షణ: ఏ ఒక్క చిన్నారికీ విద్య దూరం కాకుండా సమీపంలో పాఠశాల సౌకర్యం ఉండేలా చూడాలని కమిటీలకు స్పష్టం చేశారు.

కాగా, ఈ ఆస్తులను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (PPP) మోడల్‌లో వినియోగించుకునే ప్రతిపాదన ఉన్నప్పటికీ, పాఠశాల ఆస్తులను పూర్తిగా ప్రైవేట్ లేదా పీపీపీ విధానంలోకి అప్పగించడానికి ప్రభుత్వం అనుకూలంగా లేదని మంత్రి స్పష్టం చేశారు.



# ఇరాన్‌ను శాశ్వతంగా మట్టుబెడతాం

**ప్రపంచ నేతల సమక్షంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు..**

**గ్రీన్‌లాండ్‌లో రెండు భారీ సైనిక స్థావరాల ఏర్పాటుకు డెన్మార్క్‌తో ఒప్పందం; ఐరాసలో ఇరాన్ వాకౌట్**

బలగం టీవీ, హైదరాబాద్

ఐక్యరాజ్యసమితి (యుఎన్) సర్వసభ్య సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రసంగంతో కలకలం రేపారు. ఇరాన్‌పై యుద్ధం ప్రారంభించేందుకు తాను తీసుకున్న నిర్ణయాన్ని ఐరాస వేదికగా మంగళవారం ఆయన తీవ్రంగా సమర్థించుకున్నారు. ప్రపంచ శాంతి కోసం ఇతర దేశాల నేతలు వెనకడుగు వేసిన వేళ తాను దృఢమైన నిర్ణయం తీసుకున్నానని, తీవ్రవాద ఇరాన్ ప్రభుత్వం బలంగా ఉండి కాకుండా బలహీనపడి, నిరాశతోనే దాడులకు దిగుతోందని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా ట్రంప్ ఇరాన్‌కు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. "ప్రస్తుతం నా ముందు రెండు మార్గాలు ఉన్నాయి. ఇరాన్ మళ్లీ కోలుకుని మధ్యప్రాచ్యంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా మారేలా ఒప్పందం చేసుకోవాలా? లేదా ఇరాన్ ఇతరులను నాశనం చేయకుండా శాశ్వతంగా ఆ ఇస్లామిక్ రిపబ్లిక్‌ను త్వరితగతిన సర్వనాశనం చేయాలా? అనేదే నా నిర్ణయం" అని ట్రంప్ పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచి, యుద్ధాన్ని ముగించేందుకు చర్చల మేస వద్దకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ట్రంప్ ప్రసంగిస్తున్న సమయంలో ఇరాన్ ప్రతినిధి బృందం సభ నుంచి వాకౌట్ చేసింది.

తన ప్రసంగంలో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అధికారంలో నుంచి తొలగించిన అమెరికా సైనిక చర్యను, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) నియంత్రణలపై తన వ్యతిరేకతను ట్రంప్ ప్రస్తావించారు. ఐరాస వేదికగా ప్రసంగం ముగిసిన అనంతరం డెన్మార్క్ ప్రధాని మెట్టె ఫ్రెడరిక్సన్, గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్-ఫ్రెడరిక్ నీల్సన్‌లతో ట్రంప్ సమావేశమై గ్రీన్‌లాండ్‌లో అమెరికా సైనిక ఉనికిని పెంచే భద్రతా ఒప్పందంపై సంతకం చేశారు. ఇందులో భాగంగా గ్రీన్‌లాండ్‌లో రెండు భారీ సైనిక స్థావరాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు.

# చైనా రసాయనాలపై భారత్ యాంటీ డంపింగ్ దర్యాప్తు



బలగం టీవీ, హైదరాబాద్

చైనా నుంచి దిగుమతి అవుతున్న గ్లైసిన్ రసాయనంపై భారత్ యాంటీ డంపింగ్ దర్యాప్తును ప్రారంభించింది. రుచిని పెంచేందుకు, ఔషధాల తయారీలో ఉపయోగించే గ్లైసిన్ దిగుమతుల వల్ల దేశీయ తయారీదారులకు నష్టం జరుగుతోందన్న ఫిర్యాదు నేపథ్యంలో ఈ చర్య చేపట్టింది.

దేశీయ సంస్థ అవిడ్ ఆర్గానిక్స్ వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన వాణిజ్య నివారణల డైరెక్టరేట్ జనరల్ (డీజీటీఆర్)కు ఫిర్యాదు చేసింది. చైనా నుంచి తక్కువ ధరలకు దిగుమతవుతున్న గ్లైసిన్ కారణంగా తమకు గణనీయమైన నష్టం వాటిల్లుతోందని సంస్థ ఆరోపించింది. దిగుమతులపై యాంటీ డంపింగ్ సుంకం విధించాలని కోరింది.

ఈ దర్యాప్తు కోసం 2022 నుంచి 2025 వరకు గల గణాంకాలను డీజీటీఆర్ పరిశీలించనుంది. చైనా దిగుమతుల వల్ల దేశీయ పరిశ్రమకు నష్టం జరిగిందని నిర్ధారణ అయితే, సుంకాలు విధించాలని డీజీటీఆర్ సిఫారసు చేస్తుంది. తుది నిర్ణయం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తీసుకుంటుంది.

చౌకైన చైనా ఉత్పత్తులు భారత్‌లోకి పెద్దఎత్తున ప్రవేశించే ప్రమాదం ఉందని, చైనా పారిశ్రామిక అదనపు ఉత్పత్తి సామర్థ్యం, అమెరికా–చైనా వాణిజ్య ఉద్రిక్తతలు దీనికి కారణమవుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే చైనా సహా పలు దేశాల నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై భారత్ అనేక యాంటీ డంపింగ్ దర్యాప్తులు చేపట్టింది.

సుంకాల ఎగవేతపై మరో దర్యాప్తు

చైనా, దక్షిణ కొరియా నుంచి దిగుమతయ్యే క్లోరినేటెడ్ పాలీవినైల్ క్లోరైడ్ (సీపీవీసీ) రెసిన్‌పై విధించిన యాంటీ డంపింగ్ సుంకాలను మలేసియా, జపాన్, థాయ్‌లాండ్ మీదుగా దిగుమతులు చేసుకుంటూ తప్పించుకుంటున్నారన్న ఆరోపణలపై కూడా డీజీటీఆర్ దర్యాప్తు ప్రారంభించింది.

పారిశ్రామిక పైపుల తయారీలో ఉపయోగించే ఈ ఉత్పత్తిపై విధించిన సుంకాలను ఎగవేసేందుకు వాణిజ్య మార్గాలను మార్చారని డీసీడబ్ల్యూ లిమిటెడ్, ఎపిగ్రల్ లిమిటెడ్, లుబ్రిజోల్ అడ్వాన్స్డ్ మెటీరియల్స్ ఇండియా ఆరోపించాయి. చైనా నుంచి నేరుగా కాకుండా జపాన్, మలేసియా, థాయ్‌లాండ్ నుంచి దిగుమతులు గణనీయంగా పెరిగాయని తెలిపాయి.

# బంగ్లాదేశ్ కొత్త రాయబారిగా విదేశాంగ కార్యదర్శి, అసద్ ఆలమ్ సియామ్;

**భారత్ నుంచి 'అగ్రిమెంట్' జారీ**

**సీనియర్ దౌత్యవేత్తను న్యూఢిల్లీకి పంపుతున్న ఢాకా; సంబంధాల పునరుద్ధరణ దిశగా రెండు దేశాల కీలక అడుగు**

బలగం టీవీ, ఢాకా:



న్యూఢిల్లీలో బంగ్లాదేశ్ కొత్త హైకమిషనర్‌గా ఆ దేశ విదేశాంగ కార్యదర్శి అసద్ ఆలమ్ సియామ్ నియామకానికి భారత ప్రభుత్వం అధికారికంగా ఆమోదం (అగ్రిమెంట్) తెలిపింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ నుంచి అధికారిక సమ్మతి పత్రం అందిందని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ అధికారి మంగళవారం వెల్లడించారు. దీనిపై బుధవారం అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

1995 బ్యాచ్‌కి చెందిన సీనియర్ దౌత్యవేత్త అయిన సియామ్, ప్రస్తుతం జెనీవాలోని ఐక్యరాజ్యసమితికి శాశ్వత ప్రతినిధిగా నియమితులైన ప్రస్తుత హైకమిషనర్ ఎం. రియాజ్ హమీదుల్లా స్థానంలో బాధ్యతలు స్వీకరిస్తారు. సియామ్ గతంలో అమెరికా, ఆస్ట్రేలియాలలో బంగ్లాదేశ్ రాయబారిగా సేవలు అందించారు.

కాగా, ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత్ తరఫున మాజీ కేంద్ర మంత్రి దినేష్ త్రివేదిని ఢాకాలో హైకమిషనర్‌గా న్యూఢిల్లీ నియమించింది. దానికి సమాన స్థాయి దౌత్య హోదాను కొనసాగించేందుకు బంగ్లాదేశ్ కూడా తమ అత్యున్నత అధికారినే భారత్‌కు పంపుతుండటం గమనార్హం. 2024 ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయాక ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం హయాంలో ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో, ఈ తాజా నియామకాలు దౌత్య సంబంధాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# నీటి కొరత, పెరిగిన ధరల వేళ అత్యవసర పరిస్థితి..

**ఆమోదం తెలిపిన మోల్డోవా పార్లమెంట్**

**నిష్ప్రయోజన నీటి వినియోగంపై ఆంక్షలు విధించే అవకాశం; శీతాకాలానికి ముందే హెచ్చరిక జారీ చేసిన ప్రధాని వాసిలే తోఫాన్**

బలగం టీవీ, హైదరాబాద్

తీవ్రమైన నీటి కొరత, ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంతో యూరోపియన్ యూనియన్ అభ్యర్థి దేశమైన మోల్డోవాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశంలోని విద్యుత్, నీటి సరఫరా విభాగాల్లో 60 రోజుల పాటు అత్యవసర పరిస్థితి (State of Emergency) విధించేందుకు మోల్డోవా పార్లమెంట్ మంగళవారం ఆమోదం తెలిపింది. నీస్టర్ (Dniester), ప్రుట్ (Prut) నదుల్లో నీటి మట్టాలు అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం, అంతర్జాతీయ సంఘర్షణల కారణంగా ఇంధన ధరలు ఆకాశాన్నంటడమే ఇందుకు ప్రధాన కారణమని పర్యావరణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

101 స్థానాలు ఉన్న మోల్డోవా పార్లమెంట్‌లో ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 54 ఓట్లు, వ్యతిరేకంగా 20 ఓట్లు రాగా, 22 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఈ అత్యవసర పరిస్థితి రాబోయే శనివారం నుంచి అమల్లోకి రానుంది. అంతర్జాతీయ ఇంధన సంక్షోభం, శీతాకాలంలో ఎదురయ్యే సవాళ్లపై అధ్యక్షురాలు మైయా శాందు జాతీయ భద్రతా మండలి సమావేశం నిర్వహించిన మరుసటి రోజే పార్లమెంట్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

ఈ పరిణామంపై మోల్డోవా ప్రధాని వాసిలే తోఫాన్ మాట్లాడుతూ.. "తీవ్ర కరువు, మధ్యప్రాచ్యం మరియు ఉక్రెయిన్‌లలో యుద్ధాలు, ఇంధన రిఫైనరీల ధ్వంసం వంటి సమస్యలు ఒకేసారి రావడం వల్ల ఇంధన రంగానికి తీవ్ర విఘాతం కలిగింది. మేము శీతాకాలంలోకి అడుగుపెడుతున్న వేళ పలు ముప్పులు ఒకేసారి ముంచుకొస్తున్నాయి" అని పేర్కొన్నారు. ప్రధాన నీటి వనరు అయిన నీస్టర్ నదిలోకి సెకనుకు



కనీసం 60 క్యూబిక్ మీటర్ల నీరు రావలసి ఉండగా, ప్రస్తుతం కేవలం 22 క్యూబిక్ మీటర్లు మాత్రమే వస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

అవసరం లేని పనులకు నీటి వినియోగాన్ని పరిమితం చేసేలా ఆంక్షలు విధించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కాగా, ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థపై రష్యా జరిపిన దాడుల వల్ల గ్రిడ్ లైన్లు దెబ్బతినడం, విద్యుత్ కేంద్రాలపై దాడులతో నీస్టర్ నది కలుషితం కావడం మోల్డోవా నీటి, విద్యుత్ సరఫరాలపై గతంలోనూ తీవ్ర ప్రభావం చూపిన సంగతి తెలిసిందే.

# హెడ్ స్టార్ట్ ప్రిస్కూళ్లు, హెల్త్ క్లినిక్‌ల నుంచి వలసదారుల రద్దు కుదరదు..

**డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులు "అక్రమం"**

**అర్హత లేని వలసదారులకు సంక్షేమ పథకాలు నిలిపివేతపై స్టేను శాశ్వతం చేసిన కోర్టు; తీవ్ర ఊరట పొందిన వేలాది కుటుంబాలు**

బలగం టీవీ, ఢాకా:

ఉపాధి నిమిత్తం, ఇతర కారణాలతో అమెరికాలో నివసిస్తున్న కొందరు వలసదారులకు హెడ్ స్టార్ట్ ప్రిస్కూళ్లు, కమ్యూనిటీ హెల్త్ క్లినిక్‌లు, వయోజన విద్య వంటి ఫెడరల్ సంక్షేమ కార్యక్రమాలను నిలిపివేస్తూ ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చిన విధానాన్ని అమెరికా ఫెడరల్ కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఈ మేరకు రోడ్ ఐలాండ్ ఫెడరల్ జడ్జి మేరీ మెక్‌ఎల్రాయ్ ట్రంప్ పరిపాలనా రద్దు ఆదేశాలను కొట్టివేశారు.

గత ఏడాది జూలై 2025లో ట్రంప్ ప్రభుత్వం 'పర్సనల్ రెస్పాన్సిబిలిటీ అండ్ వర్క్ ఆపర్చునిటీ రీకాన్సిలియేషన్ యాక్ట్' అనే పాత చట్టాన్ని ప్రాతిపదికగా చేసుకుని, అక్రమంగా నివసిస్తున్న వారితో పాటు నిర్దిష్ట వర్క్ వీసాలు, DACA, తాత్కాలిక రక్షణ హోదా (TPS) కలిగిన వారిని "అర్హత లేని విదేశీయులు" (Nonqualified Aliens) గా వర్గీకరిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నిర్ణయం ద్వారా వారికి ఆరోగ్య, విద్యా సంబంధిత ఫెడరల్ సేవలను దూరం చేయాలని భావించింది.

అయితే, 20 డెమొక్రటిక్ రాష్ట్రాల అటార్నీ జనరల్స్, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జడ్జి, నిబంధనల సవరణలో ట్రంప్ ప్రభుత్వం సరైన ప్రక్రియను అనుసరించలేదని, ఇది "విధానపరంగా చెల్లుబాటు కాదు" (procedurally invalid) అని స్పష్టం చేస్తూ గతంలో విధించిన తాత్కాలిక స్టేను సోమవారం శాశ్వతం చేశారు.ఈ తీర్పుపై న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ హర్షం వ్యక్తం చేశారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌లు, ఫుడ్ బ్యాంకులు, చిన్న పిల్లల విద్య వంటి సామాజిక భద్రతా నెట్‌వర్క్‌ను కూల్చివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు శ్రామిక కుటుంబాలకు తీవ్ర ముప్పుగా మారేవని, ఈ తీర్పు వారందరికీ ఊరటనిచ్చిందని కొనియాడారు.

# ఐదేళ్ల మిషన్ ముగింపు వేళ 'INIRR' సంచలన నివేదిక..

**సగటున రూ. 37 లక్షలకు పైగా పరిహారం!**

**అధికారికంగా 1,184 కేసుల్లో నిర్ణయాలు; బాధితులతో ప్రత్యేకంగా సమావేశం కానున్న పోప్ లీయో XIV**

బలగం టీవీ, హైదరాబాద్

ఫ్రాన్స్‌లోని క్యాథలిక్ చర్చిలు, మతపరమైన సంస్థల్లో దశాబ్దాలుగా సాగిన లైంగిక వేధింపుల బాధితులకు ఊరట నిచ్చేందుకు ఏర్పాటైన స్వతంత్ర సంస్థ 'INIRR' (నేషనల్ అథారిటీ ఫర్ రికగ్నిషన్ అండ్ రిపేరేషన్) తన ఐదేళ్ల సేవలను ముగించే దిశగా కీలక గణాంకాలను వెల్లడించింది. చర్చి ప్రతినిధుల చేతిలో లైంగిక దాడికి గురైన దాదాపు 2,000 మంది బాధితులు నష్టపరిహారం, గుర్తింపు కోసం తమను ఆశ్రయించినట్లు సంస్థ మంగళవారం ప్రకటించింది.

ఫ్రాన్స్‌లో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న పోప్ లీయో XIV నాలుగు రోజుల పర్యటనకు సరిగ్గా ముందు ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనలో భాగంగా పోప్ ఏడుగురు లైంగిక దాడి బాధితులతో వ్యక్తిగతంగా సమావేశమై మాట్లాడనున్నారు. 2021లో వెలువడిన ఒక నివేదిక ప్రకారం, గత 70 ఏళ్లలో ఫ్రాన్స్‌లో దాదాపు 3,30,000 మంది చిన్నారులు చర్చి ప్రతినిధుల చేతిలో లైంగిక వేధింపులకు గురయ్యారని అంచనా వేశారు.

సంఖ్యల్లో INIRR నష్టపరిహార కార్యక్రమం వివరాలు:

1,184 నిర్ణయాలు: ఇప్పటివరకు 1,184 మంది బాధితులకు ఆర్థిక మరియు ఇతర రూపాల్లో నష్టపరిహారాన్ని అందిస్తూ అధికారిక నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 31 నాటికే కొత్త దరఖాస్తుల స్వీకరణ ముగిసినప్పటికీ, వచ్చే ఏడాది చివరి వరకు బాధితులకు ఈ సంస్థ మార్గదర్శకత్వం వహిస్తుంది. దీని స్థానంలో శాశ్వత ప్రాతిపదికన పనిచేసే మరొక వ్యవస్థ రానుంది.

అధికారిక గుర్తింపు లేఖ (1 లేఖ): ఈ ప్రక్రియ ముగిశాక, చర్చి నుంచి బాధితులకు "గుర్తింపు లేఖ" అందుతుంది. ఇందులో చర్చి చేసిన తప్పులను, జరిగిన అన్యాయాన్ని అధికారికంగా అంగీకరిస్తూ నష్టపరిహార వివరాలను పొందుపరుస్తారు.

సగటున 36,892 యూరోలు: అర్హులైన బాధితులకు సగటున 36,892 యూరోలు (సుమారు రూ. 37.8 లక్షలు / $42,186) పరిహారంగా అందించారు. దీనికి సంబంధించిన నిధులను చర్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫండ్ ద్వారా చెల్లిస్తుంది.

బాధితుల సగటు వయస్సు 56 ఏళ్లు: ఈ పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి సగటు వయస్సు 56 సంవత్సరాలుగా ఉంది. వీరిలో మూడింట రెండు వంతుల మంది పురుషులు కాగా, ఒక వంతు మహిళలు ఉన్నారు.

కేవలం ఆర్థిక సాయమే కాకుండా, బాధితులు మానసికంగా కోలుకునేందుకు సైకలాజికల్ సపోర్ట్, తమ అనుభవాలను పుస్తక రూపంలో రాసుకోవడానికి సహకారం, మరియు ప్రాణత్యాగం చేసిన లేదా మరణించిన బాధితుల జ్ఞాపకార్థం స్మారక పలకలను ఏర్పాటు చేయడం వంటి అనేక మానసిక, సామాజిక మద్దతు చర్యలను INIRR అందించింది.

# విదేశీ వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక సిబ్బంది..

**ప్రాంతీయ భాషల్లో శిక్షణ**

**వ్యాపార సులభతర వాణిజ్యం (Ease of Doing Business), స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సమగ్ర సమీక్షా సమావేశం**

బలగం టీవీ, హైదరాబాద్

దేశీయ ఉత్పత్తుల ఎగుమతులను మరింత ప్రోత్సహించేందుకు, కొత్త మరియు ఉన్నత స్థాయి ఎగుమతిదారులకు స్థానిక భాషల్లో అవగాహన కల్పించేందుకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఎగుమతిదారులకు మార్గదర్శకత్వం (Handholding Support) అందించడానికి ప్రాంతీయ భాషల్లో ప్రవేశం ఉన్న సుమారు 1,000 మందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి పియూష్ గోయల్ మంగళవారం తెలిపారు.

'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (వ్యాపార సులభతర విధానం) మరియు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (FTA) అవకాశాలపై పరిశ్రమల రంగానికి చెందిన భాగస్వాములతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విభాగం కోసం వేర్వేరు కార్యాలయాలు కాకుండా, పారిశ్రామికవేత్తల సౌకర్యార్థం ప్రధాన నగరాల్లో అన్ని సేవలను ఒకే చోట అందించేలా సమగ్ర 'కామర్స్ అండ్ ఇండస్ట్రీ' ఆఫీసులను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందన్నారు.

సమావేశంలో వెల్లడించిన ప్రధాన ముఖ్యాంశాలు:

1,000 మందికి ప్రాంతీయ భాషల్లో శిక్షణ: జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో కొత్త మరియు ప్రతిపాదిత ఎగుమతిదారులకు వాణిజ్య ప్రక్రియలు, నిబంధనలపై శిక్షణ పొందిన ఈ సిబ్బంది పరిశ్రమల చాంబర్లు, ప్రాంతీయ సంఘాల ద్వారా మద్దతు ఇస్తారు.

డిజిటల్ విప్లవం & వ్యవస్థల అనుసంధానం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (FTA) కింద ఆరిజిన్ సర్టిఫికేట్ల డిజిటల్ వెరిఫికేషన్, డీజీఎఫ్‌టీ (DGFT), కస్టమ్స్, బ్యాంకుల వ్యవస్థల మధ్య మరింత అనుసంధానత పెంచాలని పరిశ్రమల ప్రతినిధులు కోరగా, ప్రభుత్వం అందుకు సానుకూలంగా స్పందించింది.

దేశీయ రంగానికి ప్రోత్సాహం: క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్లు (QCOs), కనీస దిగుమతి ధర (MIP) నిబంధనలు, దిగుమతి సుంకాల పెంపు వల్ల ఎగుమతుల రంగం 15 రెట్లు విస్తరించిందని, సుమారు రూ. 500 కోట్ల కొత్త పెట్టుబడులతో పాటు 5,000 కొత్త ఉద్యోగాలు వచ్చాయని ప్రభుత్వం తెలిపింది.

లాజిస్టిక్స్ సవాళ్లపై చర్చ: సముద్ర రవాణా వ్యయాలు (Sea-freight costs), డాక్యుమెంటేషన్ ఆలస్యం వంటి లాజిస్టిక్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

సమావేశం అనంతరం ఫార్‌ఐ (FarEye) చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సూర్యాంశ్ జలాన్ మాట్లాడుతూ.. భారత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు విదేశీ మార్కెట్లను తెరిచినప్పటికీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (MSMEలు) విదేశీ కస్టమర్లకు తక్కువ ధరకే, నమ్మకమైన డెలివరీ అందించే సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ, పీఎం గతిశక్తి, యూఎల్ఐపీ (ULIP)లను అనుసంధానిస్తూ సాంకేతిక పరిజ్ఞానం, AI ద్వారా లాజిస్టిక్స్ ప్రక్రియను సులభతరం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## రెండు నెలల వ్యవధిలోనే యాపిల్‌లో రెండోసారి ఉద్యోగాల కోత

బలగం టీవీ, హైదరాబాద్



ప్రముఖ అంతర్జాతీయ టెక్ దిగ్గజం యాపిల్ (Apple) తన వ్యాయామ, ఆరోగ్య సంరక్షణ విభాగంలో ఉద్యోగుల కోతకు శ్రీకారం చుట్టినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదిక పేర్కొంది. కంపెనీ అందిస్తున్న సబ్‌స్క్రిప్షన్ ఆధారిత ఫిట్‌నెస్ సర్వీస్ అయిన 'యాపిల్ ఫిట్‌నెస్ ప్లస్' (Fitness+) ఆడియో కంటెంట్ బృందంపై ఈ ప్రభావం పడనుంది.

యాపిల్ వాచ్ యూజర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన నారేటెడ్ గైడెడ్ ఆడియో వాకింగ్, రన్నింగ్ సేవలు 'టైమ్ టు వాక్' (Time to Walk), 'టైమ్ టు రన్' (Time to Run) విభాగాల్లో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను విధుల్లోంచి తొలగించారు.

కొత్త కంటెంట్ ఆలస్యం: ఈ విభాగంలో సిబ్బంది తగ్గినందున, మునుపటిలా వేగంగా కాకుండా ఇకపై కొత్త ఆడియో వర్కౌట్ సెషన్లు, ఎపిసోడ్‌ల విడుదల కొంత నెమ్మదించనుంది.

సేవలు బంద్ కావు: ఫిట్‌నెస్ ప్లస్ సేవలను గానీ, లేదా ఆడియో ఫీచర్లను గానీ పూర్తిగా నిలిపివేసే ఆలోచన తమకు లేదని యాపిల్ స్పష్టం చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆడియో లైబ్రరీ యూజర్లకు యథావిధిగా అందుబాటులో ఉంటుంది.

రెండో విడత రిక్రూట్‌మెంట్ మార్పులు: గడిచిన రెండు నెలల వ్యవధిలోనే యాపిల్ ఉద్యోగులను తగ్గించుకోవడం ఇది రెండోసారి. అంతకుముందు ఆగస్టులో విజన్ ప్రో (Vision Pro), సిరి (Siri), ఏఐ (AI) విభాగాలు సహా పలు సాఫ్ట్‌వేర్ టీమ్‌లలో దాదాపు 200 మందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు వార్తలు వచ్చాయి.

ప్రస్తుతం యాపిల్ తన ఫిట్‌నెస్ ప్లస్ సేవలను, సమగ్ర ఆరోగ్య సమాచారాన్ని అందించే 'యాపిల్ హెల్త్' (Apple Health) యాప్‌తో మరింత పటిష్టంగా అనుసంధానించేందుకు యోచిస్తోందని, అందులో భాగంగానే వ్యయ నియంత్రణ చర్యలు చేపడుతోందని సమాచారం.




# నెహ్రూ నుంచి మోదీ వరకు..

**ప్రధానుల రుచులు, వంటకాలపై ఆసక్తికర విశేషాలు!**

**కేంద్ర మంత్రి జయంత్ చౌదరి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ; మాజీ ప్రధానుల కుటుంబ సభ్యుల ముచ్చట్లు**

బలగం టీవీ, హైదరాబాద్

భారతదేశాన్ని పాలించిన ప్రధానుల వ్యక్తిగత జీవితాలు, వారి ఆహారపు అలవాట్లు, వంటకాలు మరియు దౌత్యపరమైన విందుల వెనుక ఉన్న ఆసక్తికర కథనాలతో రూపొందించిన "ది ప్రైమ్ మినిస్టర్స్ టేబుల్: డెలికసీస్ & డిప్లొమసీస్ ఫ్రమ్ ది ఎరా ఆఫ్ నెహ్రూ టు మోదీ" (The Prime Minister's Table: Delicacies & Diplomacies from the Era of Nehru to Modi) పుస్తకం న్యూఢిల్లీలోని 'ది పార్క్' హోటల్‌లో ఘనంగా ఆవిష్కరించబడింది.

సీనియర్ పత్రకారులు పురబీ శ్రీధర్, సంగీతా సింగ్ సంయుక్తంగా రాసిన ఈ పుస్తకాన్ని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఉద్యమకత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) మరియు మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ మనవడైన జయంత్ చౌదరి ఆవిష్కరించారు. అమరిల్లిస్ (మనూల్ పబ్లిషింగ్ హౌస్) సంస్థ ఈ పుస్తకాన్ని ప్రచురించింది.

పుస్తకావిష్కరణలో వెల్లడించిన ప్రధాన ముఖ్యాంశాలు:

చౌదరి చరణ్ సింగ్ కుటుంబం: తమ ఇంట్లో నెయ్యి వాడకం ఎక్కువగా ఉండేదని, తన తండ్రి మామిడి జీడి నూనెతో తల మర్దన చేసుకునేవారని జయంత్ చౌదరి గుర్తుచేసుకున్నారు. లాల్ బహదూర్ శాస్త్రి: ఆయన కొడుకు అనిల్ శాస్త్రి మాట్లాడుతూ, శాస్త్రి గారు భోజన ప్రియుడు కాదని, చాలా తక్కువ మొత్తంలో ఆహారం తీసుకునేవారని, అయితే ఒక్కోసారి కుటుంబాన్ని బయటకు తీసుకెళ్లి రుచికరమైన వంటకాలు తినిపించేవారని తెలిపారు.

పి.వి. నరసింహారావు: పీవీ గారి మనవడు ఎన్.వి. సుభాష్ మాట్లాడుతూ, తన తాతగారు నియమబద్ధమైన శాకాహారి అని వెల్లడించారు. పీవీ గారు ఇంటికి వచ్చిన అతిథులకు పప్పు, రసం, అన్నం, పాపడ్, ఇడ్లీలను వడ్డించేవారని, పాకిస్థాన్‌తో మామిడి పండ్లు, దక్షిణ భారత కారం పొడి (Gunpowder) మార్పిడి చేసుకునేవారని చెప్పారు.

వి.పి. సింగ్: మాజీ ప్రధాని వి.పి. సింగ్ మనవరాలు రిచా సింగ్ మాట్లాడుతూ, తమ ఇంట్లో సాంప్రదాయ రాజస్థానీ భోజనం ప్రధానంగా ఉండేదని, బయట తినడం చాలా అరుదని చెప్పారు.

అటల్ బిహారీ వాజ్‌పేయీ: మాజీ ఐటీడీసీ డైరెక్టర్ రాజీవ్ మేకిన్ మాట్లాడుతూ.. వాజ్‌పేయీ గారికి పాత ఢిల్లీ చాట్ పాపిడీ, మిఠాయిలు మరియు చేపల వంటకాలంటే ఎంతో ఇష్టమని గుర్తు చేసుకున్నారు.

రాజకీయ జీవితానికి ఆవల ప్రధానులను ఒక "మానవీయ కోణంలో" పాఠకులకు పరిచయం చేయడమే ఈ పుస్తక ప్రధాన ఉద్దేశమని రచయిత్రులు పురబీ శ్రీధర్, సంగీతా సింగ్ తెలిపారు. ప్రధానుల వంటశాలలు భారతదేశ సాంస్కృతిక, రాజకీయ చరిత్రకు అద్దం పడతాయని Apeejay Surrendra Park Hotels ఛైర్‌పర్సన్ ప్రియా పాల్ పేర్కొన్నారు.



## బుకర్ ప్రైజ్ షార్ట్‌లిస్ట్‌లో మార్లన్ జేమ్స్, డగ్లస్ స్టువర్ట్

బలగం టీవీ, హైదరాబాద్

బుకర్ ప్రైజ్‌ను రెండుసార్లు గెలుచుకున్న ఐదో రచయితగా నిలిచే అవకాశం మార్లన్ జేమ్స్, డగ్లస్ స్టువర్ట్‌కు లభించింది. ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్ 2026 తుది జాబితాలో వీరిద్దరి పేర్లు చోటుచేసుకున్నాయి. జులైలో ప్రకటించిన 13 మంది సెమీఫైనలిస్టుల నుంచి న్యాయనిర్ణేతలు ఆరుగురిని తుది జాబితాకు ఎంపిక చేశారు.

మార్లన్ జేమ్స్ రచించిన 'ది డిసప్పియరర్స్', డగ్లస్ స్టువర్ట్ రాసిన 'జాన్ ఆఫ్ జాన్' నవలలు షార్ట్‌లిస్ట్‌లో ఉన్నాయి. 2015లో 'ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ సెవెన్ కిల్లింగ్స్'కు జేమ్స్ బుకర్ ప్రైజ్ అందుకున్నారు. 2020లో 'షగ్గీ బైన్' నవలకు స్టువర్ట్ ఈ పురస్కారాన్ని గెలుచుకున్నారు.

వీరిలో ఎవరైనా ఈసారి విజేతగా నిలిస్తే రెండుసార్లు బుకర్ ప్రైజ్ గెలుచుకున్న ఐదో రచయితగా రికార్డు సృష్టిస్తారు. ఇప్పటివరకు జె.ఎం. కోట్జీ, పీటర్ క్యారీ, హిల్లరీ మాంటెల్, మార్గరెట్ అట్‌వుడ్ రెండుసార్లు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

తుది జాబితాలో పులిట్జర్ బహుమతి గ్రహీత ఎలిజబెత్ స్ట్రౌట్ కూడా ఉన్నారు. ఆమె 'ది థింగ్స్ వి నెవర్ సే' నవలకు చోటు దక్కింది. రెబెక్కా పెర్రీ రచించిన 'మే వి ఫీడ్ ది కింగ్', 81 ఏళ్ల ఎం. జాన్ హారిసన్ రాసిన 'ది ఎండ్ ఆఫ్ ఎవ్రీథింగ్', ల్యాక్ కెన్నార్డ్ రచించిన 'బ్లాక్ బ్యాగ్' ఇతర తుది జాబితా రచనలు.

ఈ ఏడాది బుకర్ ప్రైజ్ కోసం మొత్తం 163 రచనలు పరిశీలించగా, వాటిలో ఆరు నవలలను తుది జాబితాకు ఎంపిక చేశారు. న్యాయనిర్ణేతల బృందానికి చరిత్రకారిణి మేరీ బియర్డ్ నేతృత్వం వహించారు. పల్ప్ బ్యాండ్ గాయకుడు జార్విస్ కాకర్, అమెరికన్ నవలా రచయిత్రి ప్యాట్రిషియా లాక్‌వుడ్ తదితరులు బృందంలో ఉన్నారు.

1969లో ప్రారంభమైన బుకర్ ప్రైజ్ ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లంలో రచించబడి బ్రిటన్ లేదా ఐర్లాండ్‌లో ప్రచురితమైన నవలలకు అందజేస్తారు. ఈ ఏడాది విజేతకు 50 వేల పౌండ్ల నగదు బహుమతి లభించనుంది. 2025లో హంగేరియన్–బ్రిటిష్ రచయిత డేవిడ్ సలాయ్ రచించిన 'ఫ్లెష్' నవలకు బుకర్ ప్రైజ్ లభించింది.

# కృత్రిమ మేధస్సుపై అమెరికా–చైనా కొత్త చర్చలు

బలగం టీవీ, వాషింగ్టన్/బీజింగ్

కృత్రిమ మేధస్సు (ఏఐ)కు సంబంధించిన అవకాశాలు, ముప్పులపై చర్చించేందుకు అమెరికా, చైనా కొత్త ద్వైపాక్షిక చర్చల వేదికను ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. వారాంతంలో జరిగిన చర్చలు విజయవంతమయ్యాయని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ దశాబ్దానికిపైగా తర్వాత తొలిసారి వైట్‌హౌస్‌లో అధికారిక పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

కొత్త చర్చల వేదిక ద్వారా ఏఐ రంగంలో ఉమ్మడి లక్ష్యాలు, ఎదురయ్యే ముప్పులపై ఇరు దేశాలు చర్చించనున్నాయి. జాతీయ భద్రతకు సంబంధించిన కొన్ని ఏఐ ఘటనలపై పరస్పర సమాచారాన్ని అందించే విధానాన్ని కూడా అమెరికా ప్రతిపాదించింది.

అత్యాధునిక ఏఐ నమూనాల అభివృద్ధి ఇప్పటికే ఉన్న భద్రతా చర్యలను మించిపోయే పరిస్థితి ఏర్పడితే వాటి అభివృద్ధి వేగాన్ని నియంత్రించాల్సి ఉంటుందని అమెరికా ఏఐ సంస్థల ప్రముఖులు పేర్కొంటున్నారు. ఆంత్రోపిక్ సంస్థ సీఈఓ డారియో అమోడీ కూడా ఈ అంశంపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మరోవైపు చైనా కూడా ఏఐ నమూనాలు భద్రతా పరీక్షలను మోసం చేయడం, నియంత్రిత వాతావరణాల నుంచి బయటపడటం, స్వయంగా సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడం వంటి ప్రమాదాలను గుర్తించింది.

అయితే ఇలాంటి ముప్పులను గుర్తించడంలో కొంత సారూప్యత ఉన్నప్పటికీ, వాటిని నియంత్రించే విధానాల్లో అమెరికా, చైనాల మధ్య తేడాలు ఉన్నాయి. చైనా జాతీయ సాంకేతిక కమిటీ 260 రూపొందించిన ఏఐ భద్రతా పాలన మార్గదర్శకాల్లో స్వీయ మెరుగుదల, పరీక్షకులను మోసం చేయడం, పరీక్షా వాతావరణాల నుంచి బయటపడటం వంటి అంశాలను ప్రస్తావించింది. శిక్షణ దశలోనే భద్రతా ప్రమాణాలను పరిశీలించాలని సూచించింది. అయితే ఇవి మార్గదర్శకాలే తప్ప, ఏఐ సంస్థల్లో స్వతంత్ర పరిశీలకుడికి నిరంతర ప్రాప్యత కల్పించే చట్టబద్ధ హక్కును కల్పించలేదు.

చైనాలో అమలులో ఉన్న జనరేటివ్ ఏఐ సేవల మధ్యంతర నిబంధనల ప్రకారం ప్రజలకు ఏఐ సేవలను అందించే సంస్థలు శిక్షణకు ఉపయోగించే డేటా, డేటా వర్గీకరణ, అల్గారిథమ్‌లకు సంబంధించిన



నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ప్రారంభానికి ముందు భద్రతా అంచనాలు, నమోదు ప్రక్రియలు అవసరమయ్యే సందర్భాలు కూడా ఉన్నాయి. సేవలు ప్రారంభమైన తర్వాత కంటెంట్ నియంత్రణ, వినియోగదారుల రక్షణ, ఏఐ రూపొందించిన సమాచారాన్ని గుర్తించే విధానం వంటి బాధ్యతలు కొనసాగుతాయి.

అమోడీ ప్రతిపాదిస్తున్న విధానంలో ఏఐ నమూనా అభివృద్ధి సమయంలోనే స్వతంత్ర పరిశీలకుడికి సంస్థలో నిరంతర ప్రాప్యత ఉండాలి. ప్రమాదకర సామర్థ్యాలు నిర్దిష్ట స్థాయికి చేరినప్పుడు అదనపు భద్రతా చర్యలు అమల్లోకి రావాలని ఆయన సూచించారు. అయితే ఇది ప్రస్తుతం అమెరికాలో అమలులో ఉన్న చట్టం కాకుండా ఒక ప్రతిపాదన మాత్రమే.

ఓపెన్ వెయిట్ ఏఐ నమూనాలు, ఏఐ ఏజెంట్ల విస్తరణతో నియంత్రణ మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఓపెన్ వెయిట్ నమూనాల సంఖ్యలు ఇతరులకు అందుబాటులోకి వచ్చిన తర్వాత వాటిని డౌన్‌లోడ్ చేసి మార్చడం, తిరిగి శిక్షణ ఇవ్వడం సాధ్యమవుతుంది. దీంతో అసలు అభివృద్ధిదారుల నియంత్రణ పరిమితమయ్యే అవకాశం ఉంటుంది. ఏఐ ఏజెంట్లు నియంత్రిత వాతావరణాల నుంచి బయటపడే ప్రమాదంపై కూడా చైనా సైబర్‌స్పేస్ నియంత్రణ సంస్థ ఇటీవల హెచ్చరించింది.

ఏఐ రంగంలో భద్రతా చర్యలతో పాటు అమెరికా–చైనా వ్యూహాత్మక పోటీ కూడా విధానాల రూపకల్పనపై ప్రభావం చూపుతున్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఏఐ అభివృద్ధిని నెమ్మదించాలన్న ప్రతిపాదనలపై సెప్టెంబర్ 14న స్పందించిన చైనా విదేశాంగ శాఖ.. బెదిరింపు కథనాలు, ఘర్షణాత్మక పోటీ ప్రపంచ ఏఐ పాలనను దెబ్బతీస్తాయని పేర్కొంది.

చైనా ఏఐ సంస్థలు కూడా అధిక కంప్యూటింగ్ వ్యయం, పెట్టుబడుల సమీకరణ, ఆదాయాన్ని పెంచుకోవాల్సిన ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. జిపు, మినీమ్యాక్స్ వంటి సంస్థలు బహిరంగంగా నమోదయ్యాయి. మూన్‌షాట్ సంస్థ హాంకాంగ్‌లో నమోదుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

# దేశవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్‌వేల డిజైన్లలో ఏకరూపత..




**సమగ్ర ప్రాజెక్టు నివేదికలకు స్పష్టమైన రూల్స్**
**2036-37 నాటికి 50,000 కి.మీ లక్ష్యంగా అడుగులు; బారియర్-లెస్ టోలింగ్, 1 మీటర్ RCC కాంపౌండ్ వాల్ నిర్మాణం తప్పనిసరి**

బలగం టీవీ, హైదరాబాద్

భారతదేశంలో హైస్పీడ్ కారిడార్లు అనబడే యాక్సెస్-కంట్రోల్డ్ జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణంలో సంపూర్ణ ఏకరూపత, స్థిరత్వాన్ని తీసుకురావడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) నూతన సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది.

ఇప్పటివరకు కన్సల్టెంట్లు వేర్వేరు ప్రమాణాలు, అంచనాలతో డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులను తయారు చేస్తుండగా, ఇకపై NHAI నిర్దేశించిన స్పష్టమైన డిజైన్లు మరియు సాంకేతిక ప్రమాణాల ఆధారంగానే వీటిని రూపొందించాల్సి ఉంటుంది. విజన్ 2047 ప్రణాళికలో భాగంగా 2036-37 నాటికి దాదాపు 50,000 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్లను అభివృద్ధి చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

రహదారుల నిర్మాణానికి ముందు చేపట్టే ట్రాఫిక్ గణన ప్రక్రియను NHAI మరింత ఆధునీకరించింది. కేవలం స్థానిక వాహనాల రద్దీని మాత్రమే కాకుండా, ఆర్థిక పురోగతి కారణంగా పెరిగే సరుకు రవాణాను, జీఎస్‌టీ పోర్టల్స్, గనుల శాఖల సమాచారం మరియు టోల్ లావాదేవీల డేటాతో సరిపోల్చి ట్రాఫిక్ మోడలింగ్ చేయాలని స్పష్టం చేసింది. రోజువారీ ప్రయాణించే ప్యాసింజర్ కార్ యూనిట్ల (PCU) సంఖ్యను బట్టి రహదారుల లేన్లను నిర్ణయించనున్నారు. 15,000 PCU వరకు ఉన్న చోట 4-లేన్ల హైవే మరియు 4-లేన్ల నిర్మాణాలను, 15,000 నుండి 25,000 PCU మధ్య ఉంటే 4-లేన్ల హైవేతో పాటు 6-లేన్ల నిర్మాణాలను, అలాగే 25,000 నుండి 40,000 PCU ఉంటే 6-లేన్ల హైవే మరియు 6-లేన్ల నిర్మాణాలను చేపడతారు.

ఈ కారిడార్లలో స్థానిక లేదా అడ్డంగా వచ్చే వాహనాల వల్ల వేగానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు నేరుగా కలిసే జంక్షన్లను (At-grade intersections) పూర్తిగా నిషేధించారు. కేవలం ప్రత్యేకంగా డిజైన్ చేసిన ర్యాంప్‌ల ద్వారా మాత్రమే ప్రధాన రహదారిపైకి అనుమతిస్తారు. రైతులు హార్వెస్టర్లు, ట్రాక్టర్ల వంటి భారీ వ్యవసాయ యంత్రాలను సులభంగా తీసుకెళ్లేందుకు వీలుగా అండర్‌పాస్‌ల ఎత్తును 4.50 మీటర్లుగా నిర్ణయించారు. దీనికితోడు పట్టణ, నివాస ప్రాంతాల్లో ఇరువైపులా డ్రైనేజీతో కూడిన ఫుట్‌పాత్‌లు, సర్వీస్ రోడ్లు నిర్మిస్తారు. ప్రయాణికుల ముందస్తు సమాచారం కోసం ఎగ్జిట్ పాయింట్‌కు 5 కి.మీ మరియు 2 కి.మీ ముందే ఓవర్‌హెడ్ గ్యాంట్రీలను, 1 కి.మీ మరియు 500 మీటర్ల ముందే కాంటిలివర్ గ్యాంట్రీలను ఏర్పాటు చేయడం తప్పనిసరి చేశారు.

వేగవంతమైన ప్రయాణం కోసం మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో (MLFF) లేదా బారియర్-లెస్ టోలింగ్ వ్యవస్థను ఈ ప్రాజెక్టుల డిజైన్లలో భాగం చేశారు. రోడ్డు ఆక్రమణలు, అనధికార ప్రవేశాలను అడ్డుకోవడానికి సరిహద్దులెంబడి (Right of Way) ఒక మీటరు ఎత్తు గల ఆర్‌సీసీ (RCC) కాంపౌండ్ వాల్ నిర్మిస్తారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కారిడార్ డివైడర్లలో పెంచే మొక్కలకు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీరందించేలా, డిపిఆర్ దశలోనే ప్లాంటేషన్ ప్లాన్‌ను పొందుపరచాలని జాతీయ రహదారుల సంస్థ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# విద్యుత్ సరఫరాలో అంతరాలు తొలగించాలి

బలగం టీవీ, హైదరాబాద్

దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయికి చేరినప్పటికీ, సరఫరాలో ప్రాంతాల మధ్య తీవ్ర వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. గురుగ్రామ్‌లోని ఖరీదైన నివాస ప్రాంతాల్లో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడి డీజిల్ జనరేటర్లపై ఆధారపడాల్సి వస్తుండగా, పక్కనే ఉన్న ఢిల్లీలో దాదాపుగా విద్యుత్ కోతలు లేకపోవడం పంపిణీ సంస్థల పనితీరులో ఉన్న వ్యత్యాసాన్ని స్పష్టం చేస్తోంది.

విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో తయారైన విద్యుత్‌ను అధిక వోల్టేజీతో సుదూర ప్రాంతాలకు ప్రసారం చేసిన తర్వాత వినియోగదారులకు అవసరమైన స్థాయిలో సరఫరా చేయడం పంపిణీ సంస్థల బాధ్యత. విద్యుత్ చట్టం–2003 ప్రకారం వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయ విద్యుత్ అందేలా పంపిణీ సంస్థలను నియంత్రణ కమిషన్లు పర్యవేక్షించాలి.

ముంబైలో ఒకే ప్రాంతంలో టాటా పవర్, బెస్ట్, అదానీ ఎలక్ట్రిసిటీ వంటి పలు పంపిణీ సంస్థలు పనిచేస్తున్నాయి. వినియోగదారులకు సరఫరాదారును ఎంచుకునే అవకాశం ఉండటం వల్ల పోటీ, పెట్టుబడులు, సాంకేతికత వినియోగం పెరిగే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

వేసవిలోనే ఎందుకు కోతలు?

వేసవిలో ఎయిర్ కండిషనర్ల వినియోగం భారీగా పెరగడంతో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. జాతీయ స్థాయిలో విద్యుత్ అందుబాటులో ఉన్నప్పటికీ స్థానిక పంపిణీ వ్యవస్థ సామర్థ్యం ఆ డిమాండ్‌కు అనుగుణంగా పెరగకపోతే సాంకేతిక కారణాలతో విద్యుత్ కోతలు విధించాల్సి వస్తుంది. అందువల్ల భవిష్యత్ డిమాండ్‌ను అంచనా వేసి పంపిణీ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని ముందుగానే పెంచాల్సిన అవసరం ఉంది.

పంపిణీ సంస్థలకు తగిన ఆదాయం అందేలా విద్యుత్ ధరలను నియంత్రణ కమిషన్లు నిర్ణయించాలని, అవసరమైన మౌలిక వసతులపై పెట్టుబడులు పెట్టేలా చూడాలని సూచిస్తున్నారు. కొత్త పంపిణీ సంస్థలకు అవకాశం కల్పించడం ద్వారా పోటీ పెరిగి, కొత్త పెట్టుబడులు రావడంతో పాటు వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం వేగవంతం కావచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సౌర విద్యుత్, బ్యాటరీ నిల్వలపై దృష్టి

ప్రభుత్వ భవనాలు, ఇతర ప్రజా ప్రదేశాల్లో సౌర విద్యుత్ పలకలను పెద్దఎత్తున ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయమైన కొనుగోలు ధరలు కల్పించాలని సూచిస్తున్నారు. స్థానికంగా సౌర విద్యుత్ ఉత్పత్తి పెరగడం వల్ల ప్రసార ఖర్చులు తగ్గడంతో పాటు పంపిణీ సంస్థలపై భారం తగ్గే అవకాశం ఉంటుంది.

అదేవిధంగా విద్యుత్ డిమాండ్ అధికంగా ఉండే ప్రాంతాల్లో బ్యాటరీ నిల్వ వ్యవస్థలను ఏర్పాటు చేస్తే పగటిపూట ఉత్పత్తి అయ్యే తక్కువ ధర సౌర విద్యుత్‌ను నిల్వ చేసి సాయంత్రం డిమాండ్ పెరిగిన సమయంలో వినియోగించుకోవచ్చు. వేసవిలో కొన్ని గంటలపాటు మాత్రమే అవసరమయ్యే గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలను కూడా గరిష్ఠ డిమాండ్ సమయంలో వినియోగించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

ఈ చర్యలను సమన్వయంతో అమలు చేస్తే నగరాలు, పట్టణాలు, దూర ప్రాంతాల్లో తరచూ, సుదీర్ఘంగా ఏర్పడే విద్యుత్ అంతరాయాలను తగ్గించవచ్చని విశ్లేషణ పేర్కొంది. ఇందుకోసం వచ్చే రెండు నుంచి మూడేళ్లలో దశలవారీగా సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించింది.

## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్.. టీవీలపై భారీ డిస్కౌంట్లు

బలగం టీవీ, హైదరాబాద్

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ అక్టోబర్ 8 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టీవీల కొనుగోలుపై ముందస్తు ఆఫర్లను అమెజాన్ ప్రకటించింది. వివిధ రకాల టీవీలపై గరిష్ఠంగా 65 శాతం వరకు తగ్గింపు అందిస్తోంది. వీటితోపాటు బ్యాంకింగ్ ఆఫర్లు, అమెజాన్ పే బ్యాలెన్స్ ద్వారా కొనుగోళ్లపై క్యాష్‌బ్యాక్, నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయాలను కూడా అందుబాటులోకి తెచ్చింది.

రూ.15 వేలలోపు టీవీలపై గరిష్ఠంగా 50 శాతం వరకు తగ్గింపు ఉంది. 32 అంగుళాల టీవీల్లో కొన్ని మోడళ్ల ధరలు రూ.9,999 నుంచి ప్రారంభమవుతున్నాయి. ఈ విభాగంలో బ్యాంకింగ్ ఆఫర్ ద్వారా గరిష్ఠంగా రూ.3 వేల వరకు అదనపు తగ్గింపు లభించనుంది.

రూ.30 వేలలోపు టీవీలపై గరిష్ఠంగా 40 శాతం వరకు తగ్గింపు ప్రకటించారు. 40, 43 అంగుళాల టీవీలతోపాటు 4కే క్యూఎల్ఈడీ మోడళ్లు ఈ విభాగంలో ఉన్నాయి. బ్యాంకింగ్ ఆఫర్ ద్వారా రూ.3,500 వరకు తగ్గింపు, అమెజాన్ పే బ్యాలెన్స్ ద్వారా సుమారు రూ.1,000 వరకు క్యాష్‌బ్యాక్ లభించనుంది.

రూ.50 వేలలోపు టీవీలపై గరిష్ఠంగా 50 శాతం వరకు తగ్గింపు ఉంది. 43, 55 అంగుళాల మోడళ్లను ఈ విభాగంలో అందుబాటులో ఉంచారు. బ్యాంకింగ్ ఆఫర్ ద్వారా రూ.3 వేల వరకు, అమెజాన్ పే బ్యాలెన్స్ ద్వారా సుమారు రూ.2,700 వరకు క్యాష్‌బ్యాక్ పొందే అవకాశం ఉంది.

ప్రీమియం టీవీలపై కూడా గరిష్ఠంగా 50 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నారు. 43, 55 అంగుళాల టీవీల్లో పలు మోడళ్లు రూ.50 వేలలోపు ధరలకు అందుబాటులోకి రానున్నాయి. రూ.70 వేలకుపైగా ధర ఉన్న అల్ట్రా ప్రీమియం టీవీలపై గరిష్ఠంగా 60 శాతం వరకు తగ్గింపు ప్రకటించారు. రూ.1 లక్షకుపైగా ధర ఉన్న 55, 65, 86, 98 అంగుళాల టీవీలకు ఈ ఆఫర్లు వర్తించనున్నాయి. ఈ విభాగంలో బ్యాంకింగ్ తగ్గింపు రూ.4,600 వరకు, అమెజాన్ పే క్యాష్‌బ్యాక్ సుమారు రూ.4,400 వరకు, నో-కాస్ట్ ఈఎంఐ ద్వారా రూ.12 వేల వరకు ప్రయోజనం పొందే అవకాశం ఉంది.

టీవీ కొనుగోలులో ఇవి గమనించాలి

టీవీ కొనుగోలు చేసేటప్పుడు గది పరిమాణం, వీక్షించే దూరాన్ని బట్టి తెర పరిమాణాన్ని ఎంచుకోవాలి. చిన్న గదులకు 43 లేదా 55 అంగుళాల టీవీలు సరిపోతాయి. చిత్ర నాణ్యత కోసం 4కే రిజల్యూషన్, హెచ్‌డీఆర్ సదుపాయం ఉన్న మోడళ్లను పరిశీలించాలి. ఓఎల్ఈడీ టీవీలు మెరుగైన కాంట్రాస్ట్, నలుపు రంగు చిత్రాలను అందిస్తాయి. ఎక్కువ వెలుతురు ఉన్న గదులకు ఎల్ఈడీ, క్యూఎల్ఈడీ మోడళ్లు అనుకూలంగా ఉంటాయి.

గేమింగ్ కోసం టీవీ కొనేవారు 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, హెచ్‌డీఎంఐ 2.1 వంటి సదుపాయాలను పరిశీలించాలి. హెచ్‌డీఎంఐ, యూఎస్‌బీ, వై-ఫై, బ్లూటూత్ కనెక్టివిటీతోపాటు ఈ-ఏఆర్‌సీ వంటి సదుపాయాలు ఉన్నాయో చూడాలి. టీవీ సౌండ్ నాణ్యత కూడా పరిశీలించి, అవసరమైతే సౌండ్‌బార్‌ను వినియోగించుకోవచ్చు.

## సచిన్ టెండూల్కర్ పెట్టుబడులు ఉన్న 'స్పిన్నీ' పబ్లిక్ ఇష్యూకు సిద్ధం!

బలగం టీవీ, హైదరాబాద్

రూ.3,000 కోట్లతో ఐపీఓ.. కొత్త షేర్లు, గ్లోబల్ ఇన్వెస్టర్ల ఓఎఫ్ఎస్ ద్వారా నిధుల సేకరణ

ముంబై: ప్రముఖ మాజీ క్రికెటర్ సచిన్ తెండూల్కర్ వ్యూహాత్మక భాగస్వామిగా ఉన్న సెకండ్ హ్యాండ్ (యూజ్డ్) కార్ల విక్రయ ప్లాట్‌ఫామ్ 'స్పిన్నీ' (Spinny) రూ.3,000 కోట్ల ఐపీఓ (IPO) కోసం రహస్య మార్గంలో (Confidential route) మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి దాఖలు చేసింది.

నీరజ్ సింగ్, మోహిత్ గుప్తా, రామన్షు మహౌర్‌లు 2015లో స్థాపించిన ఈ స్టార్టప్, తన మాతృ సంస్థ 'వాల్యూడ్రైవ్ టెక్నాలజీస్' ద్వారా ఈ ఐపీఓను నిర్వహించనుంది. పబ్లిక్ ఇష్యూకు వెళ్లే ప్రణాళికలో భాగంగా గత నెలే వాల్యూడ్రైవ్ టెక్నాలజీస్‌ను ప్రైవేట్ లిమిటెడ్ నుండి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చారు.

స్పిన్నీ ఐపీఓ & వ్యాపార ముఖ్యాంశాలు:

ఐపీఓ వివరాలు: దాదాపు రూ.3,000 కోట్ల విలువైన ఈ ఐపీఓలో కొత్త షేర్ల జారీ (Fresh Issue) తో పాటు టైగర్ గ్లోబల్, ఆక్సెల్ వంటి ప్రముఖ అంతర్జాతీయ ఇన్వెస్టర్ల ఆఫర్ ఫర్ సేల్ (OFS) రూపంలో షేర్ల విక్రయం ఉండనుంది.

మార్కెట్ లిస్టింగ్: సెబీ అనుమతులకు లోబడి ఈ కంపెనీ 2027 నాటికి స్టాక్ మార్కెట్లలో లిస్ట్ అయ్యే అవకాశం ఉంది. ఈ ఇష్యూ నిర్వహణ బాధ్యతలను కొటక్ మహీంద్రా క్యాపిటల్, సిటీగ్రూప్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా మరియు 360 వన్ వామ్‌లకు అప్పగించారు.

ఆర్థిక పురోగతి: ఎఫ్‌వై24 (FY24) లో రూ.3,730 కోట్లుగా ఉన్న కంపెనీ నిర్వహణ రాబడి, 25 శాతం వృద్ధితో ఎఫ్‌వై25 (FY25) నాటికి రూ.4,657 కోట్లకు చేరింది. ఎఫ్‌వై26 (FY26) లో ఇది రూ.6,000 కోట్లు దాటినట్లు అంచనా కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 25-30 శాతం వృద్ధిని నమోదు చేయవచ్చని భావిస్తున్నారు.

నెట్‌వర్క్ & పెట్టుబడులు: ఇప్పటివరకు ఈ యూనికార్న్ సంస్థ సుమారు 780 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. ప్రస్తుతం నెలకు దాదాపు 15,000 కార్లను విక్రయిస్తూ 25 నగరాల్లో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ఈ విభాగంలో కార్స్24 (Cars24), కార్‌దేఖో (CarDekho) లు స్పిన్నీకి ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి.

## అక్టోబర్ 7న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

బలగం టీవీ, హైదరాబాద్

అక్టోబర్ 7న జరగనున్న 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వ్యాపార అనుకూల ప్రక్రియాపరమైన సంస్కరణలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. పన్ను రేట్లలో పెద్ద మార్పుల కంటే జీఎస్టీ నమోదు, రీఫండ్‌లు, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) వినియోగం వంటి అంశాల్లో నిబంధనలను సరళీకరించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి.

2025 సెప్టెంబర్‌లో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో విస్తృత స్థాయిలో పన్ను రేట్ల సంస్కరణలకు కేంద్రం, రాష్ట్రాలు అంగీకరించడంతో ప్రస్తుతం ప్రధానంగా ప్రక్రియాపరమైన మార్పులపై దృష్టి సారించనున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. నిజాయితీగా పన్ను నిబంధనలు పాటించే వ్యాపారులకు అనుసరణ భారాన్ని తగ్గించడం, అదే సమయంలో ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేతకు పాల్పడేవారు, మోసాలకు పాల్పడేవారిపై నియంత్రణ కొనసాగించడం లక్ష్యంగా సంస్కరణలు ఉండనున్నాయి.

కొనుగోలుదారులకు ఐటీసీ రక్షణ

సరఫరాదారులు వసూలు చేసిన పన్నును ప్రభుత్వానికి చెల్లించకపోయినా, కొనుగోలుదారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించిన సందర్భాల్లో వారికి ఐటీసీ నిరాకరించడంపై పరిశ్రమ వర్గాలు చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిజాయితీగా పన్ను నిబంధనలు పాటించిన కొనుగోలుదారులను రక్షించే విధానాన్ని కౌన్సిల్ పరిశీలించే అవకాశం ఉంది. అదే సమయంలో తప్పుడు ఐటీసీ క్లెయిమ్‌లను అడ్డుకునే చర్యలు కొనసాగనున్నాయి.

ఇన్‌పుట్ సేవలపై విలోమ పన్ను నిర్మాణం కారణంగా పేరుకుపోయే ఐటీసీకి సంబంధించిన రీఫండ్ విధానంలోనూ మార్పులను పరిశీలించవచ్చని అధికారులు తెలిపారు. ఇన్‌పుట్‌లపై పన్ను రేటు, తుది ఉత్పత్తులపై పన్ను రేటు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు వ్యాపార సంస్థలకు ఐటీసీ పేరుకుపోతుంది. దీనికి సంబంధించిన రీఫండ్ ప్రక్రియను మరింత సరళీకరించే అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది.

రాష్ట్రాల మధ్య ఐటీసీ బదిలీ

బహుళ రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ఐటీసీని సులభంగా బదిలీ చేసుకునే విధానంపైనా కౌన్సిల్ దృష్టి పెట్టవచ్చు. నిర్మాణం, పనుల ఒప్పందాలకు సంబంధించిన ప్రస్తుతం నిరోధిత ఐటీసీలను హేతుబద్ధీకరించే అంశాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉంది.

పన్ను చెల్లింపుదారుల మధ్య లావాదేవీల సమన్వయానికి సంబంధించిన వివాదాలను తగ్గించడం, పన్ను అనుసరణను సులభతరం చేయడం, నిబంధనలు పాటించే వ్యాపారులకు ఉపశమనం కల్పించడం ద్వారా జీఎస్టీ వ్యవస్థను మరింత అంచనా వేయదగినదిగా మార్చే అవకాశం ఉందని చార్టర్డ్ అకౌంటెంట్ దిలీప్ బి. దేశాయ్ పేర్కొన్నారు.

# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా వినాయక నిమజ్జనం

- ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

బలగం టీవీ, వేములవాడ: మున్సిపల్ కార్యాలయంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహానికి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, బుధవారం ట్యాంక్‌బండ్‌పై ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయంలో తొలిసారిగా మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం గణనాథుని విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం చేసినట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువు కట్టపై అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ చేపట్టే పనుల్లో విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల ఇళ్లలో ఎల్లప్పుడూ పండుగ వాతావరణం నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, వైస్ చైర్మన్ నరాల శేఖర్, గౌరవ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు ప్రతాప రామకృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆయుర్వేదం--యోగాతో ఆరోగ్య పరిరక్షణ సాధ్యం..







- సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆయుర్వేద మెగా క్యాంపు..

బలగం టీవీ, సిరిసిల్ల: ధన్వంతరి జయంతి మరియు జాతీయ 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఆయుర్వేద మెగా క్యాంపును నిర్వహించారు. ఈ మెగా క్యాంపులో వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు ఆయుష్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించడంతో పాటు ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సుమారు 410 మంది ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఆయనతో పాటు ఆర్ఎంవోలు డాక్టర్ సుమన్ మోహన్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కపిల్, డాక్టర్ కాశీనాథం పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ శాఖ నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభా, డిప్యూటీ నోడల్ అధికారులు డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ నవీన్ కుమార్, క్యాంపు కన్వీనర్ డాక్టర్ స్వాతి, డాక్టర్ నస్రిన్, డీపీఎం తిరుపతి, డాక్టర్ శ్వేత, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఫార్మసిస్టులు పుష్పలత, శ్రీనివాస్, రాజేశ్వర్, లావణ్య, ప్రవీణ్, విజయ, ఎస్ఎన్ఓ సరోజ, లక్ష్మణ్, యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న, కృష్ణ, అశోక్, శ్రీకాంత్, శిరీషతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రజలు తమ రోజువారీ జీవితంలో ఆయుర్వేదం, యోగాను భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఆయుర్వేద వైద్య విధానం, యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడం ఈ మెగా క్యాంపు ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.

# నిమజ్జనంలో విధ్వంసం చేస్తానంటూ వార్నింగ్..!

- 'గొడవ పెట్టుకుంటే చంపేస్తా'.. సోషల్ మీడియాలో బెదిరింపు వాయిస్..
- మెసేజ్‌తో కలకలం..
- రంగంలోకి దిగి యువకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు..
- సెల్‌ఫోన్ స్వాధీనం..
- చట్టవ్యతిరేక పోస్టులపై కఠిన చర్యలు: సీఐ రవీందర్..

బలగం టీవీ, రుద్రంగి : వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో బెదిరింపు వాయిస్ మెసేజ్ వైరల్ చేసిన యువకుడిని రుద్రంగి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిమజ్జనం సందర్భంగా లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తానని, తనతో గొడవ పెట్టుకున్న వారిని చంపుతానంటూ మోతే నితిన్ (24) వాయిస్ మెసేజ్ ద్వారా బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై రుద్రంగి ఎస్సై మోతీరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం రుద్రంగిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అనుమానాస్పదంగా కనిపించిన నితిన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడు బెదిరింపు వాయిస్ మెసేజ్ రికార్డు చేసేందుకు ఉపయోగించిన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

### పండుగల వేళ బాధ్యతగా వ్యవహరించాలి..!

సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చట్టవ్యతిరేక సందేశాలు, బెదిరింపులు, రెచ్చగొట్టే పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని చందుర్తి సీఐ కె.రవీందర్ హెచ్చరించారు. ముఖ్యంగా వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలు సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.



# IPC చర్చ్‌లో ఘనంగా సంఘ ఐక్యత ఉజ్జీవ కూడిక..

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం ఆల్మాస్‌పూర్‌లోని IPC చర్చ్‌లో సంఘ ఐక్యత ఉజ్జీవ కూడికను పాస్టర్ కులేరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, స్తుతి ఆరాధన, వాక్య పరిచర్య కార్యక్రమాలను నిర్వహించారు. కూడికకు పెద్ద సంఖ్యలో విశ్వాసులు హాజరై భక్తిశ్రద్ధలతో ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాక్యోపదేశకులు పాస్టర్ ఖమ్మం ఏసుదాస్ మాట్లాడుతూ.. ప్రతి విశ్వాసి సంపూర్ణ విశ్వాసంతో దేవునిపై ఆధారపడాలని సూచించారు. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా నిరాశ చెందకుండా దేవునిపై విశ్వాసాన్ని కొనసాగిస్తే, ఆయన తన సమయానుసారం కార్యాలను జరిగిస్తాడని తెలిపారు. సంఘంలోని ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమ, సహోదర భావం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంఘ ఐక్యత ద్వారా విశ్వాసులు ఒకరికొకరు ఆధ్యాత్మికంగా బలాన్ని అందించుకోవడంతో పాటు, ప్రార్థనలో ఏకమై దేవుని సన్నిధిని అనుభవించాలని పేర్కొన్నారు. కుటుంబాల్లో శాంతి, సమాధానం నెలకొనడానికి, యువత మంచి మార్గంలో నడవడానికి, సమాజంలో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడానికి సంఘ ప్రార్థనలు ఎంతో అవసరమని పాస్టర్ ఏసుదాస్ అన్నారు. ప్రతి విశ్వాసి తన జీవితాన్ని దేవునికి అప్పగించి, విశ్వాసంతో ప్రార్థిస్తూ మంచి క్రైస్తవ జీవితం కొనసాగించాలని సూచించారు. కూడికలో పాల్గొన్న విశ్వాసులు సమిష్టిగా ప్రార్థనలు చేసి ఆత్మీయ ఆశీర్వాదాలను పొందారు. కార్యక్రమం ముగింపులో సంఘ నాయకులు, పాస్టర్లు ప్రసాద్, లూకా, ఎహెజ్కేల్, ఉప సర్పంచ్ కొర్రి అనిల్, ఇస్సాక్, నరసయ్య, సతీష్, బెంజిమెన్, వినయ్ తదితరులు, విశ్వాసులు కలిసి ప్రార్థనలు చేశారు.





# ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు చివరి అవకాశం..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల: తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆధ్వర్యంలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు మరో అవకాశం కల్పించినట్లు సిరిసిల్ల టీజీటీడబ్ల్యూయూఆర్‌జేసీ (గర్ల్స్) కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. 2026 సెప్టెంబర్ 24 నుంచి సెప్టెంబర్ 26 వరకు మరో మూడు రోజుల పాటు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేను కళాశాల (TGTHURJC (G)ది సిరిసిల్ల టౌన్ (ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయితీ) లో ఇంటర్ మొదటి సంవత్సరం వీ్రా.జ, దీ=ూ.జ మరియు ాాదీజు వోకేషినల్ కోర్సులలో ఖాళీ వున్న సీట్లకు ాూజ పాసైన గిరిజన బాలకల నుండి దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు వరంగల్ ఛ కరీంనగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఙ.ూ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఒక సెట్ జిరాక్స్ మరియు 4 ఫోటోలతో తేది 24-09-2026 నుండి 26-09-2026 లోపు తంగళ్ళపల్లి మండలం, ఇందిరమ్మ కాలనీ గ్రామపంచాయితీలో గల గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో సంప్రదించగలరని తెలిపారు. వివరాలకు 9948884126 మొబైల్ నెంబర్ ను సంప్రదించగలరని తెలియజేశారు.

# తహసిల్దార్ దివ్య జ్యోతిని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు..




బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల తహసిల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దివ్య జ్యోతిని బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దివ్య జ్యోతికి శుభాకాంక్షలు తెలియజేసి, మండలంలో రెవెన్యూ పరంగా ప్రజలకు అందాల్సిన సేవలు మరింత సులభతరం కావాలని ఆకాంక్షించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, వివిధ ధ్రువపత్రాలు తదితర విషయాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణ హరి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆకుల మురళి తదితరులు పాల్గొని తహసిల్దార్ దివ్య జ్యోతిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# దోస్త్ యూత్ 19వ వార్షికోత్సవం సందర్భంగా బియ్యం పంపిణీ...



బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో దోస్త్ యూత్ 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని 12 నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల చొప్పున బియ్యం బ్యాగులను యూత్ సభ్యులు పంపిణీ చేశారు. డీఎస్పీ నాగేంద్ర చారి, సీఐ వెంకటేష్, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోస్త్ యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తమ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దోస్త్ యూత్ సభ్యులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ.



బలగం టీవీ, సిరిసిల్ల: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించ నున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే బుధవారం పోలీసు అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా, ఇతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఎస్పీ పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిఐపీ, వీఐపీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలు, అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో చర్చించి, పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, ప్రజల రాకపోకలకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ డీఈ శాంతయ్య, ఎస్ఐలు గణేష్, నాగరాజు, రాజు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.